# జోరు కొనసాగించిన హస్తం

- తిరుగులేని ఆధిక్యంతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి
- సమీప బీజేపీ అభ్యర్థిపై 2,22,249తో కాంగ్రెస్ విజయబావుట
- కాంగ్రెస్ కంచుకోటగా భువనగిరి జిల్లా
- కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం
- తొలిసారిగా పార్లమెంట్‌లో అడుగు పెట్టనున్న చామల



16లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 5, జూన్ 2024 | 16 పేజీలు



# కాంగ్రెస్ విజయకేతనం





**ప్రభాతవార్త, సూర్యాపేట:** లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రకటనతో అభ్యర్థుల్లో ఉత్కంఠతకు తెరపడింది. మే 13న పోలింగ్ జరగగా 20 రోజులుగా ఫలితాల కోసం ఎదురుచూస్తూ వివిధ పార్టీల అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. మంగళవారం నల్లగొండలో జరిగిన కౌంటింగ్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. నల్లగొండ, భువనగిరి స్థానాలలో కాంగ్రెస్ జెండా ఎగిరింది. నల్లగొండలో 2014లో కాంగ్రెస్ నుండి గుత్తా సుఖేందర్‌రెడ్డి గెలుపొందగా 2019లో ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి గెలుపొందారు. తిరిగి 2024లో కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. వరుసగా 3 పర్యాయాలు నల్లగొండలో కాంగ్రెస్ విజయదుందుభి మోగించింది. తెలంగాణలోనే అత్యధిక మెజార్టీని రఘువీర్ రెడ్డి నమోదు చేసుకోవడం రాజకీయ విశ్లేషకుల్లో, వివిధ పార్టీల శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు నిరంతరం శ్రమించి విస్తృతంగా ప్రచారం చేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు తోడ్పడ్డారు.

- నల్లగొండ, భువనగిరిలో హస్తం హవా
- ప్రతి రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థుల ఆధిక్యం
- ఫలించిన కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల కృషి
- భువనగిరిపై బీజేపీ ఆశలు గల్లంతు
- ఆరు గ్యారెంటీల ప్రచారంలో కాంగ్రెస్ సఫలం
- తెలంగాణలో భారీ మెజారిటీ నమోదు చేసుకున్న రఘువీర్ రెడ్డి
- కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు





2లో...



# నేడు ఎమ్మెల్సీ కౌంటింగ్

- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- 96 టేబుల్స్‌పై లెక్కింపు
- ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం
- సాయంత్రం 4 గంటల నుంచి మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు
- అధికారులు, సిబ్బంది నియామకం
- కౌంటింగ్ పూర్తికి మూడు రోజులు పట్టే అవకాశం

16లో...

**ప్రభాతవార్త, సూర్యాపేట:** నల్గొండ ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ నేడు నల్లగొండలో ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. మే 27న పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాలు ఉన్నాయి. పోలింగ్ రోజున 3,36,013 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కౌంటింగ్ గాను నల్లగొండలోని దుప్పలపల్లి గోదాంలో నేడు ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. 12 జిల్లాల్లో 605 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించారు. కౌంటింగ్‌ను మూడు విడతల్లో లెక్కింపు పూర్తయ్యేసరికి మూడు రోజులు పట్టే అవకాశం కనిపిస్తుంది. ఈ క్రమంలో అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఓట్లకు సంబంధించి బ్యాలెట్ బాక్కులను తెచ్చి 25 ఓట్లకు ఒక కట్ట కడతారు. ఆ తర్వాత డ్రమ్ములో వేసి అన్ని కట్టలను కలుపుతారు.




## చుట్టపు చూపులా వ్యవహరిస్తున్న

# స్పెషలాఫీసర్లు!

**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల నిర్వహణ కష్టతరంగా మారింది. జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగియడంతో ఫిబ్రవరీ 1 నుంచి ప్రత్యేకాధికారుల పాలనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గెజిటెడ్ స్థాయి అధికారులను స్పెషలాఫీస్లుగా నియమించింది. ఒక్కొక్కరికి రెండ్రెండు గ్రామపంచాయతీల బాధ్యతలు సైతం కట్టబెట్టింది. అయితే అన్నీ తమై పంచాయతీల నిర్వహణ చూసుకోవాల్సిన ప్రత్యేకాధికారులు పలువురు చుట్టపు చూపుగా వచ్చిపోతూ పరిపాలన వ్యవహారాలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. దీంతో దాని ప్రభావం గ్రామ కార్యదర్శులపై పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్పెషలాఫీసర్లు కొందరు పట్టించు కోకపోవవడంతో పంచాయతీ కార్యకలాపాల అత్యధిక భారం ఈ సెక్రటరీలపై పడుతోందని తెలుస్తోంది. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన అమలుల్లోకి వచ్చిన నాటినుంచి పల్లెల్లో సమస్యలు దర్శనమిస్తున్నాయి. 2వ పేజీలో...

- కష్టాల నౌకరీ
- పంచాయతీ కార్యదర్శులపై అధిక పనిభారం
- పరిపాలన బాధ్యతంతా వీరే పైనే...
- పల్లె ఆలనా పాలన చూసుకోవాల్సిందే...

## చుట్టపు చూపులా వ్యవహరిస్తున్న స్పెషలాఫీసర్లు!

మొదటి పేజీ తరువాయి

సర్పంచ్‌లకు ఉండే బాధ్యతలు ప్రత్యేకాధికారులకు ఇవ్వడంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించిందనే విమర్శలు వస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవో, ఎంపీడీవో, మండల ప్రత్యేకాధికారులు కలిసి ప్రతి 15 రోజులకు, నెలకోసారైనా గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంది. కానీ, అలాంటి పరిస్థితులేమీ గ్రామ పంచాయతీల్లో కానరావడం లేదు. అయితే ప్రత్యేకాధికారులుగా నియమితులైన వారికి కూడా కష్టాలు తప్పడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే తాము నిర్వహిస్తున్న శాఖల భాధ్యతలతోపాటు పంచాయతీల్లో ప్రత్యేక అధికారి బాధ్యతలు సైతం చూసుకోవాల్సి వస్తుండటంతో రెండింటికీ న్యాయం చేయలేకపోతున్నారనే అభిప్రాయం కూడా ఉంది.

### 844 జీపీలు...326 మంది ప్రత్యేకాధికారులు

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 33 మండలాలు ఉన్నాయి. వీటిల్లో 844 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్‌ల పదవీకాంల ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన అమల్లోకి రాగా జిల్లాకు 326 మంది ప్రత్యేకాధికారులను నియమించారు. కొందరికి ఒక్క గ్రామపంచాయతీ, మరికొందరికి రెండేసి జిపిలు బాధ్యతలు అప్పగించారు. ఇలా 844 జీపీలకు 326 మంది అధికారులను నియమించారు. అయితే... వీరిలో చాలా మంది పల్లె పాలనపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వారానికి ఒకసారైనా ఆయా గ్రామపంచాయతీలను సందర్శించాల్సిన అధికారులు నెలలు గడిచినా కన్నెత్తి చూడటం లేదని తెలుస్తోంది.

### కార్యదర్శులకు తప్పని కష్టాలు

పల్లెల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పంచాయతీ కార్యదర్శులకు ఈ ప్రత్యేక పాలనతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రత్యేకాధికారులు అలా వచ్చి.. ఇలా వెళ్తారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో జీపీల్లో ఆయా పనుల్లో కార్యదర్శులే తలమునకలవుతున్నారు. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సిన ఆర్థిక సంఘం నిధులు నాలుగు నెలలుగా విడుదల కాకపోవడంతో పనులు చేపట్టలేక సతమతం కావాల్సి వస్తోంది. అసలే వేసవికాలం కావడంతో ప్రజలకు తాగునీటిని అందించేందుకు తంటాలు తప్పడం లేదు. పైపు లైన్ లీకేజీలు సరిచేయడం, కొత్త పైపులైన్లు వేయడం, బోర్ల రిపేరు చేయించడంతో పాటు ట్రాక్టర్ల డీజిల్ ఇతరత్రా ఖర్చులు, పారిశుధ్య నిర్వహణ ఇలా కార్యదర్శులకు తలకు మించిన భారమవుతోంది. కొన్ని జీపీల్లో తప్పని పరిస్థితుల్లో ఎంబీ రికార్డులు నమోదు చేస్తూ సొంతంగా ఖర్చు భరిస్తూ కాలం వెల్లదీస్తున్నామని పలువురు కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పెరిగిన పనిభారం

గ్రామాల్లో సర్పంచ్‌లను, వార్డు మెంబర్లను సమన్వయం చేసుకుంటూ ఇన్నాళ్లు విధులు నిర్వర్తించిన పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుతం ప్రత్యేకాదికారి సూచన మేరకు పనిచేయాల్సి వస్తోంది. ఆయా జీపీల్లో ప్రత్యేకాధికారులు నామ్‌కే వాస్తే అన్నట్టు వనయవహరిస్తుండటంతో కార్యదర్శులకు పని భారం పెరుగుతోంది. ఉదయం 7 గంటలకే గ్రామ పంచాయతీకి చేరుకొని ఆయా వార్డులను పరిశీలించాల్సి వస్తోంది. గ్రామంలో తాగునీరు వస్తుందా..లేదా? అనే విషయాన్ని స్వయంగా పరిశీలించాలి. ఏదైనా జఠిల సమస్య అయితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. పంచాయతీ ఆస్తులు, భూములు పరిరక్షించడంలో వీరిదే కీలక పాత్ర. పూర్తి స్థాయిలో పన్నులు వసూలు చేయడం, పంచాయతీ తీర్మానాలు ప్రవేశ పెట్టడం, జనన, మరణాల నమోదు, రికార్డుల నిర్వహణ, పంచాయతీలో పని చేసే ఉద్యోగులు, కార్మికుల పర్యవేక్షణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) నుంచి పాలనకు సంబంధించిన సమాచారం పొందడం, సమావేశాలకు హాజరు కావడం ఇలా...అనేక పనులు చూసుకోవాల్సి వస్తోందని కార్యదర్శులు అంటున్నారు.

### ప్రత్యేకాధికారులు రాకుంటే నాకు చెప్పండి

**కె. మురళి కృష్ణ జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో)**

గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా నియమితులైన అధికారులు వారానికోసారైనా గ్రామాన్ని సందర్శించాలి. అలా ఎవరైనా సందర్శించడం లేదని గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమాచారం ఇస్తే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా. ఆర్థిక సంఘం నిధులు రాకపోవడం వాస్తవమే. అధికారులంతా సమన్వయంతో పల్లెల అభివృద్ధికి పాటుపడాలి.

# కాంగ్రెస్ విజయకేతనం





మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేయడంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సఫలమయ్యారు. ప్రజలను ఆరు గ్యారెంటీల ద్వారా ఆకర్షితులను చేసుకొని ఓట్లు రాబట్టుకోవడంలో విజయం సాధించారు. మొదటినుంచి నల్లగొండలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని అందరూ భావించారు. భువనగిరిలో మాత్రం బీజేపీ గెలుస్తుందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కానీ ఫలితాల అనంతరం బీజేపీ ఆశలు గల్లంతయ్యాయి. చామల కిరణ్ కుమార్ రెడ్డి పెద్ద మెజార్టీతో గెలుపొందడంతో బీజేపీ శ్రేణులు ముక్కు మీద వేలేసుకున్నారు. భువనగిరిలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం అభ్యర్థులు పోటీలో నిలువగా చతుర్ముఖ పోటీ జరిగింది. అయినప్పటికీ కాంగ్రెస్ భారీ మెజార్టీని నమోదు చేసుకోవడం చెప్పుదగ్గ విషయం. శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు కావడం, కోమటిరెడ్డి బ్రదర్స్ ఛాలెంజ్‌గా తీసుకొని ప్రచారం చేయటం కాంగ్రెస్ భారీ మెజార్టీని సొంతం చేసుకుంది. లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాభవం ఎదరయింది. నల్గొండ, భువనగిరి లోక్సభ స్థానాల్లో ఓటమిపాలవడమే కాక రాష్ట్రంలోని 17 స్థానాల్లో ఎక్కడ బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందలేదు. దీంతో మొదటిసారిగా లోక్సభలో బీఆర్ఎస్ తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోయింది. పలు నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి షిఫ్ట్ అయ్యాయని ప్రచారం బాగా జరుగుతుంది. రాజకీయ విశ్లేషకులు, మేధావులు ఈ విషయమై చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నష్టపోగా బీజేపీకి ప్లస్ అయిందని పేర్కొంటున్నారు. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉనికిని చాటుకున్నప్పటికీ లోక్సభ ఎన్నికల్లో మాత్రం పూర్తి స్థాయి ప్రభావాన్ని కోల్పోయింది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడంతో నల్లగొండ, భువనగిరి లోక్సభ నియోజకవర్గాల పరిదిలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. గ్రామాల్లో, పట్టణాల్లో బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక ఓట్లు రావడానికి కృషి చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని పార్టీ శ్రేణులు అభినందించారు. వారి నాయకత్వంలోనే రఘువీర్ రెడ్డి మంచి మెజార్టీని సాధించారని పేర్కొన్నారు. నల్లగొండ లోక్సభ ఎన్నికల ఇన్చార్జి బాధ్యతలను తీసుకున్న మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఎంతగానో కృషి చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడంలో విజయం సాధించారు. బీజేపీ కూడా నల్లగొండ లోక్సభ పరిధిలో అంతగా ప్రభావం చూపలేకపోయింది. భువనగిరిలో మాత్రం బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. ఒక దశలో గెలుస్తామని ఆశించిన బీజేపీ శ్రేణులకు వచ్చిన ఫలితాలు నిరాశను కల్పించాయి. ఇది ఇలా ఉండగా నల్లగొండ లోక్సభ నియోజకవర్గ పరిధిలో 2061 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 8 కౌంటింగ్ హాల్స్ 122 టేబుల్స్ ఏర్పాటు చేశారు. 24 రౌండ్లు కౌంటింగ్ చేశారు. ప్రతి రౌండ్‌లోను కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ సాధించారు. అదేవిధంగా భువనగిరి లోక్సభ పరిధిలో 2141 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 8 హాల్స్, 127 టేబుల్స్ ఏర్పాటు చేశారు. 23 రౌండ్స్ కౌంటింగ్ చేశారు. అక్కడ కూడా ప్రతి రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ సాధించారు. కౌంటింగ్‌ను కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు మనోజ్ కుమార్ మానికిరావు సూర్యవంశీ, నల్లగొండ, సూర్యాపేట కలెక్టర్‌లు దాసరి హరి చందన, వెంకట్రావు, భువనగిరి కలెక్టర్ హనుంతు కే.జండగే, అధికారులు కౌంటింగ్‌ను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేశారు. నల్లగొండ లోక్సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో 17,25,465 ఓట్లకు గాను పోలింగ్ రోజున 12,77,137 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి 7,72,264 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 2,19,605 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 2,16,681 ఓట్లు వచ్చాయి. రెండవ స్థానంలో బీజేపీ, మూడో స్తానంలో బీఆర్ఎస్ నిలిచింది. కుందూరు రఘువీర్ రెడ్డి 5,52,659 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దేశంలోనే అతిపెద్ద మెజార్టీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నల్గొండ, నాగార్జునసాగర్ తదితర నియోజకవర్గాలలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. తన విజయానికి సహకరించిన వారందిరీక కృతజ్ఞతలు తెలిపారు. ఆరు మాసాల కాలంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథఖాలకు ప్రజలు ఆకర్షితులై ఓట్లు వేశారని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతగానో శ్రమించి గెలిపించారని ఆయన అన్నారు. పార్టీ శ్రేణుల, ప్రజల ఆశలను వమ్ము చేయనని నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. డిండి, బ్రాహ్మణ వెల్లంల, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తానన్నారు. అందరిని కలుపుకుపోతూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. భారీ మెజార్టీతో తనను గెలిపించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ రుణపడి ఉంటాను అన్నారు. అదేవిధంగా నల్లగొండ లోక్సభ అభ్యర్థిగా గెలుపొందిన రఘువీర్ రెడ్డి కలెక్టర్ దాసరి హరి చందన, కేంద్ర ఎన్నికల సంఘం అధికారి మనోజ్ కుమార్, మాణిక్యరావు, సూర్య వంశీ చేతుల మీదుగా గెలుపొందిన ధ్రువీకరణ పత్రాన్ని రఘువీర్ రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. 18,08,585 మంది ఓటర్లు నమోదయ్యారు. మంగళవారం అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన కౌంటింగ్‌లో 13,88,579 ఓట్లను లెక్కించారు. నోట కింద 4,571 ఓట్లు లెక్కించారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి 6,23,762 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు 4,01,513 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కి 2,54,838 ఓట్లు రాగా, సీపీఎం అభ్యర్థి జహంగీర్‌కు 28,412 ఓట్లు వచ్చాయి. పలువురు అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 2,22,249 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య జరిగిన ఉత్కంఠ పోరులో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. 2014లో బూర నర్సయ్య గౌడ్ భువనగిరి నుంచి లోక్సభ సభ్యుడిగా గెలుపొందాడు. 2019లో కాంగ్రెస్ నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లోక్సభ సభ్యుడిగా గెలుపొందారు. 2023లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. 2024లో జరిగిన భువనగిరి లోక్సభ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొంది తిరిగి కాంగ్రెస్ తన సీటును నిలబెట్టుకుంది. 23 రౌండ్లు కౌంటింగ్ జరగగా పెద్ద మెజార్టీతో ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపొందిన 8 స్థానాల్లో రెండు స్థానాలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉండటం విశేషం. రెండు చోట్ల కూడా అభ్యర్థులు మంచి మెజార్టీతో గెలుపొందడంతో రాజకీయ విశ్లేషకులు చర్చనీయాంశమైంది. అటు నల్లగొండ, ఇటు భువనగిరి లోక్సభ నియోజకవర్గాల పరిధిలో పలు అభ్యర్థులు డిపాజిట్‌ను కోల్పోయారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించినందున నియోజకవర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగుతామని గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులు అన్నారు.







## రఘువీర్ రెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన : కౌన్సిలర్ శిరీష్ మోహన్ నాయక్

*నాగార్జునసాగర్, జూన్ 4, ప్రభాతవార్త :*



నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో నందికొండ మున్సిపాలిటీ మూడవ వార్డులో అంబరాన్ని అంటిన సంబరాలు ఎంపీగా కుందూరు రఘువీర్ రెడ్డి 5 లక్షల 52 వేల పై చిలుకు మెజార్టీతో దేశంలోనే 5వ అతిపెద్ద విజయంగా నమోదు చేసుకున్న సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మూడో వార్డులో ఇంటింటికి తిరిగి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంత పెద్ద భారీ మోజార్టీని ఇచ్చిన నల్లగొండ పార్లమెంటులోని ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం భారీ మెజారిటీతో గెలుపొందిన రఘువీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి నరసింహా రావు చిన్ని జనార్ధన్ చెరుకుపల్లి వాసు వెంకటేశ్వర్లు, లక్ష్మి, భవాని, నాగమణి, నవరత్నకుమారి మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 4:*



భారతదేశంలోనే అత్యధిక మెజార్టీతో పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన కుందూరు రఘువీర్‌రెడ్డికి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ శుభా కాంక్షలు తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో విడుదలైన లోక్ సభ ఎన్నికల ఫలితాల సందర్భంగా భారతదేశం లోనే అత్యధిక భారీ మెజార్టీతో నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన కుందూరు రఘువీర్‌రెడ్డిని కలిసి దట్టి కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ యావత్ భారతదేశంలోనే ఇంత భారీ మెజార్టీత కుందూరు రఘువీర్‌ని గెలిపించడం హర్షనీయమన్నారు. గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వివాహిత ఆత్మహత్య

*హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 4 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలో అమరవరంకు చెందిన ఒక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో వెలుగు చూసింది. ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం అమరవరం గ్రామానికి చెందిన గుజ్జుల ప్రశాంతి గ్రామానికి చెందిన సైదిరెడ్డిని కొని ్న సంవత్సరాల క్రితం వివాహం చేసుకోగా వారికి ఒక బాబు జన్మించాడు. ఈ క్రమంలో 4 సంవత్సరాల క్రిందట భార్య భర్తల మధ్య అభిప్రాయ భేదాలు రావడంతో హుజూర్‌నగర్‌కువచ్చి పట్టణంలోని ఒక కిరాయి ఇంట్లో ఉంటూ బజాజ్ షోరూం నందు పని చేస్తూ ఉండేదని తెలిపారు. పెళ్లి కాకముందు నర్సింగ్ కోర్సు చదివిన ప్రశాంతి చదివిన చదువు కు ఎలాంటి ఉద్యోగం రాకపోవడంతో ఈనెల 2న ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో తీవ్ర మనస్థాపానికి గురై పొలాలకు కొట్టే గడ్డి మందును సేవించి తాను చనిపోతున్నట్లు షోరూంలో తనతోపాటు పనిచేస్తున ్ ఉద్యోగికి సమాచారం ఇవ్వగా ఈ విషయంను బంధువులకు తెలియజేయడంతో వారు వచి ్చ చికిత్స కోసం ఆమెను ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఆమె తము ్మడు మోహన్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కాంగ్రెస్‌కు జైకొట్టిన సాగర్ ఓటర్లు

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 4:*

నల్లగొండ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి , జానా తనయుడు కుందూరు రఘువీర్‌రెడ్డికి సాగర్ ఓటర్లు జైకొట్టారు కుందూరు రఘువీర్‌రెడ్డికి సాగర్ నియోజకవర్గంలో 1,07,092 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 32,002 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 24,988 ఓట్లు రాగా, సాగర్ ప్రజలు రఘువీర్‌కు 75,090 ఓట్ల మెజార్టీని అందించి అండగా నిలిచారు. అనుముల మండలంలో 12,015 ఓట్ల మెజార్టీః అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి 16,371 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 4,595 ఓట్లు, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 4,356 ఓట్లు వచ్చాయి. దీంతో అనుముల మండలంలో కాంగ్రెస్‌పార్టీకి 12,015 ఓట్ల మెజార్టీ సాధించింది. హాలియా మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌కు 6,453 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 1128ఓట్లు, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 1887 ఓట్లు వచ్చాయి. దీంతో మున్సిపాలిటీలో రఘువీర్‌కు 4,520 ఓట్ల మెజార్టీ సాధించారు. బీఆర్ఎస్‌తో పోలిస్తే బీజేపీకి హాలియా మున్సిపాలిటీలో అధిక ఓట్లు వచ్చాయి.

## అభివృద్ధికి అండగా అంధ్రా ప్రజలు

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 4:*



అంధ్రప్రదేశ్ అభివృద్ధి కావాలనే కాంక్షతోనే తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కట్టారని నాగార్జునసాగర్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అహంకారంతో వ్యవహారించిన జగన్‌మోహన్‌రెడ్డికి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని, చంద్రబాబుతో అంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో కూడా తెలుగు దేశం పార్టీ బలోపేతం అవుతుందని అశాభావం వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ గెలవడం పట్ల అనుముల మండలంలో టీడీపీ అభిమానులు సంబురాలు జరుపుకొని కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో వీరాస్వామి, నర్సిరెడ్డి, చిరంజీవి, సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి ఘన విజయం పట్ల హర్షం

*చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడి నాయకత్వంలో టిడిపి మిత్రపక్షాలు ఘన విజయం సాధించడం పట్ల చౌటుప్పల్‌లో ఆ పార్టీ మునుగోడు నియోజవకర్గ ఇంచార్జీ బడుగు లక్ష్మయ్య ఆద్వర్యంలో టిడిపి శ్రేనులు స్థానిక బిఎంఆర్ స్మారక భవన్ ముందు బాణా సంచాలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఎపి సిఎంగా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ఎన్నిక కావడం తెలుగు ప్రజల విజయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వర్కాల వెంకటేశం, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సుంకరి జంగయ్య, నల్ల పర్వతాలు యాదవ్, పాశం రఘుపతి, పోలోజు గోవిందాచారి, తడక కోటేశ్వర్, తూర్పునూరి శ్రీను, చిలువేరు రాజు, యాద వెంకటేశం, బోదుల గణేష్, గుర్రం నర్సింహా, బొడ్డు రామదాసు తదితరులున్నారు. అదే విధంగా దండుమల్కాపురంలో నారా చంద్రబాబు నాయుడి నాయకత్వంలో టిడిపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. బాబు నాయకత్వంలో ఎపి మరింత అభివృద్ధి సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో దేప శ్యామ్, మునుకుంట్ల నర్సింహాగౌడ్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## సాగర్ కాలువ తూముల షెటర్ల దొంగలు అరెస్ట్, రిమాండ్

*నేరేడుచర్ల జూన్ 4 ప్రభాతవార్త*

సాగు నీటి కాలువపై ఏర్పాటు చేసిన తూముల వద్ద ఉన్న ఇనుప సామాగ్రిని దొంగతనం చేస్తున్న ఇరువురిని అరెస్ట్ చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ మంగళవారం తెలిపారు. నేరేడుచర్ల మండల పరిధిలోని జాన్ పహాడ్ మేజర్ ఎన్ఎస్పీ కాలువ మీద గల తూములకు ఏర్పాటు చేసిన గేట్ రాడ్, షట్టర్లు, గేర్ బాక్సులు దొంగతనం చేస్తున్నారని కెనాల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా మండలంలోని దిర్సించర్ల గ్రామానికి చెందిన వేముల రాజు, వేముల శ్రీకాంత్‌లు దొంగతనం చేస్తూ పట్టుబడ్డారని వారి నుండి సామాగ్రిని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## చోరికి గురైన విద్యుత్ నియంత్రికలు

*త్రిపురారం,4జూన్,ప్రభాతవార్త:*



మండలంలోని నీలాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోగల ఘంటారావు క్యాంపులో సోమవారం అర్ధరాత్రి 25హెచ్‌పి సామర్థ్యంగల 3 విద్యుత్ నియంత్రికలు చోరీకి గురయ్యాయి.గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు గ్రామానికి విద్యుత్ సరఫరాల చేసే విద్యుత్ నియంత్రికలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని కాపర్ ,తదితర వస్తువులు అపహరించుకుపోయినట్లు తెలిపారు.విద్యుత్ అధికారులు మంగళవారం ఘటనా స్థలానికి చేరకుని గ్రామస్తులను, రైతులను సంఘటన వివరణ అడిగి తెలుసుకోవడంతోపాటు రూ.3లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు.గతంలో మండలంలోని పలు గ్రామాలలో ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ , వాటి నియంత్రణలో ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నట్లు పలువురు పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

*నాగారం, జూన్ 4, ప్రభాతవార్త :*



విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం నాగారం మండల కేంద్రంలో బోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బసవరాజు చంద్రయ్య చెందిన గేదె అదే గ్రామానికి పోతుగంటి యాదగిరి పొలంలో మేత మేసుకుంటూ బావి దగ్గరకు వెళ్ళగా కరెంట్ స్తంభం నుండి మోటార్‌కి కలిపిన విద్యుత్ తీగలు తగిలి షాక్‌తో అక్కడికి అక్కడే మృతి చెందింది. విద్యుత్ తీగలు అతుకుల వద్ద తేలి ఉండడంతోనే గేదె షాక్‌కి గురై మృతి చెందిందని చంద్రయ్య భార్య ఆరోపించింది. దీని విలువ సుమారు 40,000 ఉంటుందని అంచనా ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు కోరారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం కారణంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జొర్రిగల శ్రీనివాస్ (45) తండ్రి సత్తయ్య , మేదరి కులవృత్తి చేసుకునే వ్యక్తి మంగళవారం తనకు చెందిన వెదురు బొంగుల షాపుకు వెళ్ళి వుడ్ కటింగ్ మిషన్‌తో వెదురు బొంగులను కట్ చేసు_ండగా ప్రమాదవశాత్తు మిషన్ ద్వారా అతని కాళ్ళకు విద్యుత్ వైర్లు తగిలి షాక్ తగిలి క్రింద పడిపోయాడు.విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు జొర్రిగల సాయి నవ్య మరియు కుటుంబ సభ్యులు వెంటనే 108 కి సమాచారం అందించి కామినేని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మతి చ,ఎందినట్లు వైద్యులు ధృవీకరించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

# ముచ్చటగా మూడోసారి మోడీ

-గణనీయంగా తెలంగాణలో పుంజుకున్న బీజేపీ
టీడీపీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు

కోదాడ,(ప్రభాతవార్త):

దేశ చరిత్రలోనే కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవుతున్నాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు. మంగళవారం దేశవ్యాప్తంగా వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చిన నాటి నుండి నాటి ప్రధాని నెహ్రూ తర్వాత మూడోసారి ప్రధాని అయిన ఘనత నరేంద్ర మోడీది అని అన్నారు. గణనీయంగా తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పుంజుకుందని, అధికార పార్టీకి ధీటుగా ఎంపీ స్థానాలు సాధించడంలో బీజేపీ విజయం సాధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు, ఇప్పుడు పాలిస్తున్న పాలకుల మాయ మాటలు నమ్మే పరిస్థితి లేక ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే 2028 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. దేశంలో మూడోసారి బీజేపీకి ఇంత గణనీయమైన మార్పు రావడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ప్రజలు మూడోసారి పట్టం కట్టారని



అన్నారు. కోదాడ నియోజకవర్గంలో గత ఎన్నికలతో పోల్చుకుంటే గణనీయంగా బీజేపీ ఓటు బ్యాంకు గ్రామస్థాయి నుండి పెరిగిందని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నుండి రంగా థియేటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి రంగా థియేటర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాణాల సాయి శర్మ, బుర్ర నవీన్, రౌత్ కళ్యాణ్, బి.లచ్చు నాయక్, చింతకుంట్ల సతీష్, నాగేశ్వరరావు, రఘు, సతీష్, రాజశేఖర్, వెంకన్న, నవీన్, లింగయ్య, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



-మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట:

నల్గొండ పార్లమెంటు సభ్యులుగా రికార్డు మెజారిటీతో కుందూరు రఘువీర్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. సూర్యాపేట నియోజకవర్గం నుండి కుందూరు రఘువీర్ రెడ్డికి 70 వేల భారీ మెజారిటీ ఇవ్వడంలో కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ధన్యవాదములు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్క గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి భారీ మెజారిటీ తీసుకుని వచ్చారని అన్నారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పార్టీ నాయకులు పనిచేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఎన్నికల కోడ్ వలన ప్రభుత్వ కార్యక్రమాలు నిలిచిపోయాయని, కోడ్ తరువాత జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సూర్యాపేటలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అభివృద్ధి పథకాల అమలుపై చర్చిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి, సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు

కోదాడ,(ప్రభాతవార్త):



మే 13న ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడి టీడీపీ భారీ విజయాన్ని సాధించిన నేపథ్యంలో కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలను నిర్వహించుకున్నారు. ఖమ్మం క్రాస్ రోడ్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాంబులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చి అన్న క్యాంటీన్ మూసివేసి ప్రజా నేత చంద్ర బాబును జైల్లో పెట్టి రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన సైకో జగన్ వైయస్సార్ పార్టీని ఓడించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గుండపల్లి సురేష్, తెలుగుదేశం రాష్ట్ర సెక్రటరీ భయ్యా నారాయణ, కోడె వాసు, పార్టీ నాయకులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, చాపల శ్రీను, కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో టిడిపి సంబరాలు

చిలుకూరు, జూన్ 4 (ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తంచేస్తూ మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం టిడిపి, బిజెపి, జనసేన, పార్టీల ఆధ్వర్యంలో బాణాసంచాలుకాల్చి ఆనందోత్సవాలతో స్వీట్స్ పంపిణీ చేశారు. అదే విధంగా కట్టకొమ్ము గూడెంలో టిడిపి నాయకులు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం, ఎన్‌టిఆర్ విగ్రహాల వద్ద బాణాసంచాలు కాల్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం 9వ తారికున నాలుగోవ సారి సిఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేపట్టడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాతులూరి గుర్వయ్య, కొండా సోమయ్య, అమరారపు శ్రీమ్మనారాయణ,టైలర్ మస్తాన్, కొల్లు సత్యనారాయణ, కొల్లు బాస్కర్, మరీదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## టీడీపీ శ్రేణుల విజయోత్సవ సంబురాలు

నడిగూడెం,జూన్04, (ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మెజార్టీ ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకోవడంతో మండలంలోని రామచంద్రాపురం, వల్లాపురం, కరివిరాల గ్రామాలలో మంగళవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. పార్టీ జెండాలను చేతబూని ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరి గుండు నాగేశ్వరరావు మాట్లాడుతూ .. తెలుగుదేశం పార్టీకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. తెలంగాణలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసి గట్టి పోటీను ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పల్లపు నాగేశ్వరరావు, ఎస్కే జహీర్, దేవరంగుల వీరన్న, సీతయ్య, గణేష్, పిచ్చయ్య, దుర్గయ్య, ఆంజనేయులు, ఫయాజ్, కాసీం, సాయి, సైదులు, వీరబాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు 10వేల మెజార్టీ

నడిగూడెం,జూన్04, (ప్రభాతవార్త :

నల్గొండ కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికు నడిగూడెం మండలం నుంచి 10,479 ఓట్ల మెజార్టీ లభించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని 29 పోలింగ్ బూతుల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ లభించిందని అన్నారు. దేశ చరిత్రలోనే అత్యధిక మెజార్టీ సాధించిన ఘనత నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి దక్కిందని అన్నారు. ఓట్లు వేసి గెలిపించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ యాపాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు, మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎక్‌లాస్‌ఖాన్‌పేట మాజీ ఉపసర్పంచ్ దేవబత్తిని రమేష్‌ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రఘువీర్‌రెడ్డి గెలుపు పట్ల హర్షం ప్రకటించారు.

## తెలంగాణలో బీజేపీకు పెరిగిన ఆదరణ

నడిగూడెం,జూన్04, (ప్రభాతవార్త :

లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తెలంగాణలో బీజేపీకు ఆదరణ పెరిగిందని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. 17 స్థానాల్లో 8 చోట్ల బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించారని అన్నారు. దేశంలో బీజేపీ 3వ సారి అధికారాన్ని చేపట్టబోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలే బీజేపీని గెలిపించాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం బీజేపీ పుంజుకుందని అన్నారు. దేశ రక్షణ బీజేపీతో సాధ్యపడుతుందని ప్రజలు విశ్వసించి గెలిపించారని అన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీ గట్టి పోటీని ఇచ్చి గెలుపొందుతుందని అన్నారు.

## ఘన విజయం సాధించడం పట్ల హర్షం

-సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల (ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘనవిజయం సాధించడం పట్ల మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఘన విజయం సాధించడం, నాలుగోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు తగిన మెజార్టీ రావడం సంతోషదాయకంగా ఉందన్నారు.

## అఖండ విజయానికి చేయూతనిచ్చిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

### డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
గత ఎన్నికల్లో దొంగ ఓట్లతో ప్రజలను మభ్య పెట్టి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసినటువంటి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈరోజు ప్రజాస్వామ్యమే పద్ధతిగా జరిగినటువంటి ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలు తెలుసుకొని దేశానికి రాహుల్‌గాంధీ రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి కావాలనే ధ్రుఢ సంకల్పంతో అడుగడుగు నా నియోజకవర్గం ప్రజలు స్వాగతం పలుకుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్‌పార్టీకి జీవంపోసి మద్దతు తెలిపిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత శ్రేయస్సు కోసం ఈ ప్రాంత అభివృద్ధికోసం తన ప్రాణం ఉన్నంతవరకు మీసేవలో ఉంటూ మీ రుణం తీర్చుకుంటానని, భవిష్యత్‌లో కాంగ్రెస్‌పార్టీకి వెన్నుదన్నుగా ఉండి మీ ఆశీస్సులతో ముందుకు సాగుతానని ప్రతాప్‌రెడినడ తెలిపారు. నియోజకవర్గంలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, భవిష్యత్‌లో వారి ప్రావీణ్యత వారి పరిధిలోబట్టి స్థానం, గౌరవాలు దక్కుతాయని, కార్యకర్తలు అందరికి కూడా ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో కాంగ్రెస్‌పార్టీ స్థానిక సంస్థలు కూడా అఖండ మెజార్టీ సాధించి జనగామను మరో కాంగ్రెస్‌పార్టీ అడ్డాగా తెలంగాణలోని అగ్రభాగాన ఉండేవిధంగా మీకు ప్రతీ కష్టసుఖాల్లో వెన్నంటి ఉంటానని ఈసందర్భంగా హామీ ఇస్తు అందరికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేశారు.





## టీడీపీ శ్రేణుల సంబరాలు

**రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :**
సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన సందర్భంగా రఘునాథపల్లి మండల బస్టాండ్ వరణలో మండలపార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో మంగళవారం బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, రాష్ట్రనాయకులు ఉమ్మగోని నర్సయ్య, ఎడ్ల మల్లేశం, ఎండి.జహంగీర్, బస్సాట్, తానాజీ, జిల్లానాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కొమరం జి, నాకిర్త సత్తయ్య, మాల మల్లేశం, పిన్నింటి మల్లారెడ్డి, శాతల రవి, నకీర్త స్వామి, పన్నాల శ్రీనివాస్, పన్నాల వెంకటరమణ, నకీర్త వెంకటేశ్, పిన్నింటి నర్సయ్య, బిర్రు బాబు, పార్టీ అభిమానులు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## యశోదమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేముల

**నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త**



మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరుడు అశోక్ రెడ్డి మాతృమూర్తి నీరుడు యశోదమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, తదితర నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## కాంగ్రెస్ అభ్యర్థి చామల గెలుపుపట్ల సంబరాలు

**జనగామ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త :**



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంపట్ల జనగామ జిల్లాకేంద్రంలోని చౌరాస్తాలో కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌నాయకులు మంగళవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రెండులక్షలకు పైగా మెజార్టీతో ఘనవిజయం సాధించడంపట్ల జనగామ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన విభాగాధిపతులతో రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి



**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 4 ప్రభాతవార్త :**
కేయూ పలు విభాగాలకు నూతన అధిపతులను నియమిస్తూ ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరిలో సోషియాలజీ విభాగ అధిపతిగా ఆచార్య టి.శ్రీనివాస్, ఫిజిక్స్ విభాగ అధిపతిగా డాక్టర్ జి.మంజుల, గణితశాస్త్ర విభాగ అధిపతిగా డాక్టర్ ఆర్.భార్గవిశర్మ, బోటని విభాగ అధిపతిగా డాక్టర్ ఎం.లలిత కుమారి, జియాలజి విభాగ అధిపతిగా ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి ఉన్నారు. ఆచార్య టి.శ్రీనివాస్ ప్రస్తుత విభాగ అధిపతి డాక్టర్ కె.అయిలయ్య నుంచి సోషియాలజీ విభాగ అధిపతి బాధ్యతలు స్వీకరిస్తారు. ఆచార్య టి.శ్రీనివాస్ ప్రస్తుత విభాగ అధిపతి డాక్టర్ కె.అయిలయ్య నుంచి సోషియాలజీ విభాగ అధిపతిగా బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ మంజుల ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య సిజే.శ్రీలత నుంచి ఫిజిక్స్ విభాగ అధిపతి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ ఆర్.భార్గవి శర్మ ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య పి.మల్లారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ ఎం.లలిత కుమారి ప్రస్తుత విభాగ అధిపతి డాక్టర్ జి.లక్ష్మారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి జియాలజి విభాగ అధిపతిగా కొనసాగుతారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వీరిని అభినందించారు.

## నేడు, రేపు టీఎస్ ఐసెట్

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 4 ప్రభాతవార్త :**
ఈనెల 5, 6తేదీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాల్లో జరుగు టీజీ ఐసెట్ 2024కు మొత్తం రెండు తెలుగు రాష్ట్రాల్లో 86,514మంది అభ్యర్థులు పరీక్షకు నమోదు చేసుకున్నట్లు ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్, నర్సంపేట రీజియన్‌లో మొత్తం 8పరీక్షా కేంద్రాల్లో మూడు సెషన్‌లలో 4,659మంది పరీక్ష రాస్తారని ఆయన తెలిపారు. నర్సంపేట జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకల్ సైన్సెస్, బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ ఉన్నట్లు అదేవిధంగా వరంగల్, హన్మకొండలో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, హన్మకొండ వశిష్ట టెక్నాలజీస్, వరంగల్, తాళ్ల పద్మావతి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కాజీపేట, వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, బొల్లికుంట, మామునూరు, వరంగల్, చైతన్య డీమ్డ్ టూబి యూనివర్శిటీ, కిషన్‌పురా, హనమకొండ, నోబెల్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ చింతగట్టు హసన్‌పర్తి ఉన్నాయని తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తాపడి మహిళ మృతి

**రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :**
ట్రాక్టర్ బోల్తాపడి మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని ఆంధ్రతండాలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన భూక్య గణేష్-మంగమ్మ(40) దంపతులకు గ్రామశివారులోని గుట్టసమీపంలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిలోకి వెళ్లడానికి దాయాదులతోపాటు గణేష్ వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లడానికి పొత్తుల దారి ఉందని, ఇదే క్రమంలో గ్రామానికి చెందిన మాలోతు శినాద్రి, ధరావత్ బిల్యా ట్రాక్టర్ సహాయంతో పొత్తుల రోడ్డుకు మట్టిని పోస్తున్నారు. ఈ క్రమంలో మంగమ్మ అక్కడికి వెళ్లి ఇక్కడ ఎందుకు మట్టిపోస్తున్నారని అడ్డుపడిందని, మట్టిపోస్తున్న బిల్యాకుమారుడు రవీందర్, శినాద్రి, మాలోతు కాళీ ముగ్గురు కలిసి మంగమ్మతో గొడవపడి నెట్టివేశారని, దీంతో మంగమ్మ కిందపడడంతో ట్రాక్టర్‌లో ఉన్న మట్టిని కిందకు పోయమని బిల్యా తనకుమారుడైన రవీందర్‌కు తెలుపగా వెంటనే మట్టిని కిందకు పోసేందుకు ట్రాక్టర్ జాకీని లేపగా మట్టి కిందపడడంతోపాటు ట్రాక్టర్ ట్రాలీకూడా బోల్తాపడి మంగమ్మ మీద పడడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలుకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## బిజెపి గెలుపు సంబరాలు

**కమలాపూర్, ప్రభాత వార్త:** తెలంగాణలో బిజెపి ఎంపిలు ఘన విజయం సాధించగా కమలాపూర్ మండల వ్యాప్తంగా సంబరాలు అంబర్నాంటాయి. కరీంనగర్ లో బండి సంజయ్, మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్, సికింద్రాబాద్ లో కిషన్ రెడ్డి, నిజామాబాద్ లో ధర్మపురి అరవింద్, చేవెళ్ళలో విశ్వేశ్వర్ రెడ్డి, మహబూబ్ నగర్ లో డికె అరుణ, మెదక్ లో రఘునందన్ రావు, ఆదిలాబాద్‌లో నగేష్ లు బిజెపి ఎంపిలుగా గెలుపొందారు. దీనితో కమలాపూర్ మండల వ్యాప్తంగా గూడూరు, అంబాల బిజెపి శ్రేణులు విజయోత్సవ వేడుకలు చేసుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, బిజెపి జెండాలు పట్టుకోని వీధుల్లో సంబరాలు చేసుకోని బాణసంచా కాల్చి స్వీట్లు పంపిపెట్టారు.



## దేశవ్యాప్తంగా కమలం వికసించడంతో భాజపా సంబరాలు

**రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :**
సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో గతంలో కన్నా రెట్టింపు ఎంపీ సీట్లు సాధించినందుకు గాను ఓట్లశాతం గణనీయంగా పెరిగినందుకు గాను బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలకేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన మంగళవారం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, కల్పగూరి ప్రభాకర్, మంద వెంకటేశం, మర్కాల వెంకట్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు దైతల రంజిత్, సల్ల వాసుదేవరెడ్డి, గాదె ఉపేందర్, ధ్యావర రాజు, బోల్ల రాజ్‌కుమార్, అఖిల్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యంత్రాంగం ఆసరా..!

**-త్వరితగతిన పూర్తవుతున్న పనులు,సమయం ఆదా**

**-తక్కువ ఖర్చుతో చకచకా సాగుతున్న వైనం**

**-వ్యవసాయ పనులకు యంత్రాలను ఆశ్రయిస్తున్న రైతులు**

పరకాల-ప్రభాతవార్త:

పంటలు చేతికొచ్చే సమయంతో పాటు పంటలు వేయడం మొదలుకొని పంటలను తొలగించడం వంటి పనులకు రైతులకు వ్యవసాయ పనిలో కూలీల పని చాలానే ఉంటుంది.గతంలో యాంత్రీకరణ అందుబాటులో లేనప్పుడు ఏ రకమైన వ్యవసాయ పనైనా రైతులు కూలీలతోనే చేయించేవారు.రానురాను కూలీల కొరత పెరగడంతో పాటు కూలీల రేట్లు విపరీతంగా పెరగడంతో కూలీల కొరతను అధికమించేందుకు రైతులు ప్రతి పనికి వీలైనంతగా యంత్రాలు లేదా ట్రాక్టర్ల ద్వారా పనులను చేపడుతూ యాంత్రీకరణ వైపు చూస్తున్నారు.దుక్కిదున్నడం మొదలుకొని పంటను వేయడం,వేసిన పంటలను నూర్పిడి చేయుట,పంటను ఇంటికి తీసుకు రావడానికి,పంటను మార్కెట్ యార్డులకు తరలించడానికి ప్రతి పనిని యంత్రాల ద్వారా చేపడుతూ రైతులు యాంత్రీకరణపై ఆధార పడు తున్నారు.రైతులు ఎక్కువగా పత్తి, వరి, మిరప,జొన్న పంటలను ఎక్కువగా సాగు చేస్తారు.కూలీల కొరత అధికంగా ఉండటంతో రైతులు యంత్రాలపై ఆధారపడాల్సి వస్తుంది.మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీల కొరతతో ఇబ్బందులే పడుతున్న రైతులకు అందుబాటులో ఉన్న యంత్రీకరణపే వినియోగించుకుంటూ వ్యవసాయ పనులను తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు.యంత్రాల ద్వారా వ్యవసాయ పనులు చేసుకోవడానికి కొంత ఖర్చు ఎక్కువయినప్పటికీ అనుకున్న రోజు పనులు చేసే వీలు చేపడుతూ పంటలను వేయడం, తీయడం వంటి పనులను ట్రాక్టర్ ద్వారా మిషన్ ద్వారా చేపడుతున్నారు.కూలీల కొరతతో వ్యవసాయానికి దూరమైన రైతులు కూడా నూతన యాంత్రీకరణ పరికరాల రాకతో మళ్లీ వ్యవసాయ చేస్తూ యంత్రాలతో పనులు చేసుకుంటున్నారు.



**పత్తికర్ర తీయడం నుంచి మొదలు...**

రైతులు ఖరీఫ్కు వ్యవసాయ చేన్లను సిద్ధం చేయడానికి సీజన్కు ముందుగానే గతంలో ఎడ్లను అరకగా సిద్ధం చేసుకొని పొలంలో అదుగుపెట్టి పత్తికర్రలు తీసివేసి పొలాన్ని దున్నేవారు.ఇప్పుడు యంత్రాల ద్వారా పనులు చేయడం ద్వారా రైతులు పత్తికర్రలు తీయడం మొదలుకొని ట్రాక్టర్ల ద్వారా ప్రత్యేక మిషన్ల ద్వారా పత్తికర్రలు తీసివేస్తూ ఖరీఫ్కు సిద్ధం చేస్తున్నారు.పత్తికర్రలు తీయడానికి కూలీల కొరత ఎక్కువ ఉండటంతో రైతులు ట్రాక్టర్ల ద్వారా పత్తికర్రలు తీయడానికి మొగ్గు చూపు తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్కు పత్తికర్రలను తీయడానికి,దగ్గర పోగు చేయడానికి ఎకరానికి రైతులు 1500 నుంచి 2000 రూపాయల వరకు చెల్లిస్తున్నారు. దుక్కిదున్నడానికి ఎకరాకు 1500రూపాయలు చెల్లించి దున్నడం,తద్వారా భూమి చదును కోసం రోటవేటర్కు ఎకరాకు 1800 రూపాయలు ఇలా రైతులు ప్రతి పనికి యాంత్రీకరణ వినియోగించుకుంటూ పనులను పంటలను సాగు చేయడానికి వినియోగించుకుంటున్నారు.

**పంట చేతికి వచ్చి మార్కెట్కు తరలించే వరకూ...**

మండలంలో రైతులు సాగు చేసిన పత్తి, మిరప, వరి, మొక్కజొన్న పంటలను సాగు చేయడానికి యాంత్రీకరణను ఉపయోగించుకున్నా పంట చేతికి వచ్చే సమయంలో కూడా కూలీల కొరత తీవ్రంగా ఉండటంతో హార్వెస్టర్ల ద్వారా పంటలను కోసి నూర్పిడి చేపడుతున్నారు.కూలీల కొరత కారణంగా అందరి రైతుల పంటకు ఒకేసారి కోతకు రావడంతో రైతులు కూలీలు దొరక్కా ఉక్కిరిబిక్కిరి అయ్యేవారు.యంత్రాల రాకతో కూలీల ద్వారా 5 నుంచి 6 రోజుల వరకు పట్టే పనిని ఒకే రోజు చేసే అవకాశం ఉన్నందునా కూలీల కొరతకు ప్రత్యామ్నాయంగా యాంత్రాలు అన్నదాలకు ఆసరగా నిలువడంతో మరింత మంది యువరైతులు వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తూ యాంత్రీకరణ ద్వారా వ్యవసాయం చేయడానికి మొగ్గు చూపుతున్నారు.

# పంటల భీమా పథకం అమలు జరిగేనా?

**-ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేరేనా...**

పరకాల-ప్రభాతవార్త:

ప్రకృతి వైపరీత్యాలు,అకాల వర్షాలు,వడగండ్ల వానలు,చీడపీడలు పంటలకు నష్టం కలిగించినప్పుడు ప్రభుత్వపరంగా రైతులను ఆదుకునేందుకు గతంలో రైతు భీమా పథకం అమల్లో ఉండేది.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పంటల భీమా పథకం అమలుకు నోచుకోవడం లేదు.ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటల భీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటనలు జారీ చేయడం,ఆ మేరకు విధి విధానాలను రూపొందించాలని అధికారులను కోరడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట భీమా విషయాన్ని పట్టించు కోక పోవడంతో రైతులు 10 సంవత్సరాలుగా పంటలు నష్టపోయినప్పుడు భీమా పొందకుండా ఇబ్బందులకు గురయ్యారు.కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా పేరుతో ఈ పథకాన్ని కొనసాగిస్తోంది.రైతులు నామమాత్రం ప్రీమి యం చెల్లిస్తే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు మిగితా,ప్రీమియంను చెల్లించి ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందాన్ని కుదుర్చుకొని ఫసల్ భీమా పథకాన్ని అమలు చేసే వారు.మండలంలో వానాకాలం, యాసంగి పంటల కాలంలో సుమారు 54వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగువుతున్నాయి.ముఖ్యంగా పత్తి,వరి పంటలతో పాటు ఉద్యానవన పంటలైన మామిడి పంట కూడా సాగు అవుతోంది.పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు గత 10 సంవత్సరాల కాలంలో ఎలాంటి ఆసరా లభించలేదు.భీమా సౌకర్యం అమలు జరిగితే పంట నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీలు పంట నష్టాన్ని అంచనా వేసి అధికారులు అందించే నివేదిక ఆధారంగా పంట నష్టపరిహారం చెల్లించే వారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫసల్ భీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించడంతో జిల్లా రైతులు ఫసల్ భీమా పథకం కోసం ఎదురు చూస్తున్నారు. వానకాలం పంటల సాగు ఈనెల నుండి మొదలుకానున్న నేప థ్యంలో వెంటనే ఫసల్ భీమా పథకాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## 8వ తేదీన ములుగులో జాతీయ లోక్ అదాలత్

**లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి**

**సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్**

ములుగు, జూన్ 4, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలోని కోర్టులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8 వ తేదీన లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ములుగు టి. కన్నయ్య లాల్ తెలియజేశారు. కాబట్టి కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగదాల కేసులు, మోటర్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ మరియు కుటుంబ తగదాల కేసులు, బ్యాంకు చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్స్యూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరం కేసులు, ట్రాఫిక్ ఈ చాలన్ కేసులు మరియు ప్రి లిటిగేషన్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొన సాగించాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయ వాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియ జేస్తున్నాము, ఈ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు ఇప్పటికే పోలీసు అధికారులతో పబ్లిక్ ప్రాసి క్యూటర్లతోను, ఎక్సైజ్ శాఖ అధికారుల తోను, ఇన్స్యూరెన్స్ అధికారులతోను, న్యాయవాదుల తోనూ, బ్యాంకు మరియు చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని సీనియర్ జడ్జి తెలిపారు. ఇప్పటి వరకు ములుగు జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 332 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశామని అన్నారు. వీటిలో క్రిమినల్ 155, ఎన్ఐ యాక్ట్ 45, ఎంఎసిటి 20, వివాహ సంబంధిత 57, అదర్ సివిల్ కేసులు 45, ఈ పెట్టి కేసులు 10, ప్రీ లిటిగేషన్ బ్యాంకు / బిఎస్ఎన్ఎల్ 117 జిల్లా వ్యాప్తంగా ఈ కేసులను పరిష్కరించుటకు 3 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో వివిధ జిల్లాల పోలీస్ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయవాదులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అనిర్వచనీయమని ఆయన తెలిపారు.




# పార్టీ శ్రేణుల్లో దడ !

**-ప్రజలు టీవీల కాడా !**

**-ఎంపీ ఫలితాలపై ఉత్కంఠ**

పరకాల-ప్రభాతవార్త:

లోక్ సభ ఎన్నికల ఫలితాల లెక్కింపు ఉదయం 8గంటలకే ప్రజలు పార్టీ శ్రేణులు ఉత్కంఠతో టీవీల ముందుకు చేరారు.అయితే మూడు ప్రధాన పార్టీలకు చెందిన పరకాల ప్రాంత నాయకులు దడ పుట్టిస్తున్న వచ్చే ఫలితాల కోసం నిరీక్షిస్తూ కూర్చున్నారు.ముఖ్యంగా ప్రజల కంటే ఆయా పార్టీల దిగువ శ్రేణి నాయకులలోనే ఆతృత కనిపించింది.ఒక్కొక్క రౌండ్లో అనూహ్యంగా పెరుగుతున్న మెజారిటీతో ఆయా పార్టీల అభ్యర్థులు ముందంజలో ఉండడంతో కేరింతలు కొట్టారు.ఊహించిన దానికన్నా ఒక్కొక్క పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని ఎన్నికల సమయంలో ముమ్మరంగా ప్రచారాలను పోటా పోటీగా కొన సగాంచాయి. ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో దిగువ శ్రేణి గ్రామీణ ప్రాంత నాయకులను ప్రోత్సహించే విధంగా ఆయా పార్టీలు ప్రకటించడం గమనార్హం. రాష్ట్రంలో మెజారిటీ ఎవరికి,కేంద్రంలో అధికారం ఎవరిది అన్న రీతిలో ఆయా పార్టీల శ్రేణులు టెన్షన్లో ఉండిపోయారు.అయితే దేశ వ్యాప్తంగా అయితే నేమి? రాష్ట్ర వ్యాప్తంగా అయితేనేమి విభిన్న రీతిలో అనూహ్య రీతిలో తీర్పు ఇచ్చారని పరకాల ప్రాంత వాసులు చర్చించు కుంటున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిన జోష్కు భిన్నంగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రావడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది.

## పాఠ్య పుస్తకాలు పాఠశాల ప్రారంభంనాటికి అందిచాలి

**అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తిచేయాలి**

కొత్తగూడ జూన్ 4 ప్రభాతవార్త



పాఠశాలలు పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఏక రూప దుస్తులు అందించాలని జిల్లా శాఖధికారి పి రామారావు అన్నారు. మంగళవారం కొత్తగూడ,గంగారం మండలాలను పందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల తరగతి వారి విషయ సూచికలపై అవగాహన కలిగి ఉండేలా విషయ సూచిలక సమూహ బుక్లేట్ మండల విద్యాశాఖాధికారుల వద్ద ఉండాలని సూచించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల మరమత్తులను పరిశీలించి త్వరి తగతిన పనులు పూర్తి చేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచి చారు.బడి బాట కార్య క్రమంలో భాగంగా గ్రామంలోని బడి ఈడు పిల్లలను వారి తల్లిదండ్రులకు వివరించి పాఠశాలకు పిల్లలను చేరించాలని సూచి చారు.ఈ కార్య క్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కడియం కావ్యకు శుభాకాంక్షలు

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త



వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రత్య ర్థులను చిత్తుగా ఓడించి 2,20,339 భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ ఎంపి డాక్టర్ కడియం కావ్యకు పలు వురు శుభా కాంక్షలు తెలిపారు. మొట్ట మొదటిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ గుండా ప్రకాశరావు మర్యాద పూర్వకంగా కలిసి ఎంపి కావ్యకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థుల ఘన విజయం

## అంబరాన్నంటిన నాయకుల సంబరాలు

నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సభ్యులుగా లక్ష ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుపట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహలు వెల్లువెత్తాయి.మండల కేంద్రంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో గెలుపు సంబ రాలు అంబరాన్నంటాయి.చామల గెలుపుకు కృషి చేసిన ప్రతి నాయకుడు , కార్యకర్తలు మరియు ముఖ్యంగా తమ ఓటుతో ఆయనను ఆశీర్వదించిన నియోజకవర్గ ఓటర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.భారీగా బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదే విధంగా నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా రఘువీరారెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.రెండు పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్‌కు వచ్చేందుకు ధీటైన నాయకత్వం వహించి నాయకులకు కార్యర్తలకు దిశానిర్దేశం చేస్తూ గెలుపును సుసాధ్యం చేసిన మునుగోడు,



నల్లగొండ శాసన సభ్యులు కోమటిరెడ్డి సోదరుల కృషిని కొనియాడుతూ వారి నాయకత్వం మరియు దిశానిర్దేశంలో ప్రతి ఒక్కరూ ముందుంటామని, మన జిల్లా అభివృద్ధికి వారు అన్ని విధాలుగా తోడ్పడతారని బత్తుల ఉషయ్య పేర్కొన్నారు.కార్యక్రమంలో వడ్డె భూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎండి సాదిఖ్ అలీ, పాటి వెంకట్ రెడ్డి, ఇడుకుళ్ళ భిక్షమయ్య, దోసపాటి ప్రసాద్, వేణు, మట్టపల్లి శ్రీను, శ్రీపతి గణేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ విజయం పట్ల హర్షం ..సంబరాలు చేసుకున్న అభిమానులు

నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూటమితో కలిసి ఘన విజయం సాధించిన నేపధ్యంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన అభిమానుల సంబరాలు మిన్నంటాయి.స్థానిక బస్టాండ్ ఆవరణలో పవన్ భారీ ఫెక్సీని ఏర్పాటు చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.సినిమాల్లోనే కాదు నిజజీవితంలో కూడా ధర్మం న్యాయం అందిరికీ అందాలనే లక్ష్యాలతో రాజకీయాల్లోకి వచ్చి అదే నిబద్ధతతో ప్రజలకు సేవలందించాలనే ఆయన



తపనను గెలిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కృజ్ఞతలు తెలిపారు. పట్టణ సంద్రంలో భారీగా బాణాసంచాను కాల్చి ర్యాలీ నిర్వహించి ఆట పాటలతో నినాదాలు చేశారు.కార్యక్రమంలో పట్టణ యువత, పవన్ అభిమానులు ఎద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలుపుపై పవన్ కళ్యాణ్ అభిమానులు హంగామా

చిట్యాల, జూన్ 4, ప్రభాతవార్త:



జనసేనని పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యేగా గెలుపొందడంపై చిట్యాల మున్సిపాలిటీకి చెందిన ఆయన అభిమానులు బాణాసంచా కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు బొలుగూరి నాగరాజు, జిట్ట శేఖర్, దేశగోని సాయికుమార్, నరేష్, రవి, రామాచారి, శివ, రాము, పాల వేణు, వినయ్, చింటూ తదితరులు ఉన్నారు.

## చామల గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన నాయకులు

నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యర్థులపై లక్షకుపైగా ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన సందర్భంగా మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు శ్రీపతి గణేష్ హర్షం వ్యక్తం చేస్తూ చామలకు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థు సమస్యలను, యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలను పార్లమెంటులో ఉంచి వారి అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.

## జనసేన ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన, టిడిపి, బిజెపి కూటమి ఘన విజయం సాధించడం పట్ల జనసేన పార్టీ నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేస్తూ బాణా సంచాలు కాల్చి విజయోత్సవ సంబూరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పర్నె శివారెడ్డి, తోర్పునూరి లింగస్వామి, పెద్దగోని లింగస్వామి, కాలెట్ల రాజు, మర్ల శ్రీశైలం, రేహాన్; పల్సం శ్రీకాంత్, కృష్ణారెడ్డి, శివారెడ్డి, అంజి, సుల్తాన్, రాజు, శివరామ్ తదితరులున్నారు.

## బిజెపి విజయం పట్ల హర్షం

చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్త



లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోడీ నాయకత్వంలోని ఎన్డీఎ ప్రభుత్వ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులు మంగళవారం బాణా సంచాలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. లింగోజి గూడెంలో జాతీయ రహదారిపై వెళ్తున్న వాహణదారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, దాసోజు భిక్షమాచారి, పిల్లి బుచ్చయ య్, కడారి ఐలయ్య, బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్‌రెడ్డి, పంతంగి రంజిత్, పర్నె శ్రీనురెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, ఎర్రగోని శ్రీను, జంగయ్య, నర్సింహా, శంకర్, గణేష్, ముత్తయ్య, మల్లేశం, రమేష్, లింగస్వామి, గణేష్, వెంకటేశం, శంకర్, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.




## కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో విజయోత్సవ ర్యాలీ

నకిరేకల్, జూన్ 4, ప్రభాతవార్త :



ఈ రోజు ఆధ్రప్రదేశ్ యందు తెలుగుదేశం పార్టీ కూటమి ఘనవిజయం సాధించినందున నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య ఆధ్వర్యంలో నకిరేకల్ సెంటర్ యందు బానసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో, భువనగిరి పార్లమెంట్ కమిటి అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజు, రాష్ట్ర యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి దోమ్మాటి సైదులు నకిరేకల్ పట్టణ మున్సిపాలిటీ అధ్యక్షులు పసుపులేటి కృష్ణారెడ్డి, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షుడు అంతటి రాములు గౌడ్ కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు దోనాల వెంకట్‌రెడ్డి, నకిరేకల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నకరేకంటి సతీష్ కుమార్, పట్టణ మున్సిపాలిటీ ప్రధానకార్యదర్శి యస్ కె లతీఫ్, ఉపాధ్యక్షుడు గాదగోని ఏడుకొండలు, కట్టగూర్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు దెండే సైదులు, పట్టణ పార్టీ నాయకులు రావిరాల నర్సింహ్మా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

చిట్యాల, జూన్ 4, ప్రభాతవార్త:



భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు పై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. భువనగిరితో పాటు నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి తోకల దేవదాస్ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ పార్టీ నాయకులు ఇబ్రహీం, బోడ స్వామి, మేడిశెట్టి ఉమాశంకర్, ఏర్పుల పరమేష్, సిలివేరు శేఖర్, జిట్ట చంద్రకాంత్, దేశపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గెలుపు పట్ల హర్షం

మునగాల ప్రభాతవార్త:

ఆంధ్ర రాష్ట్ర ఎఎన్నికల్లో పిఠాపురం ఎమ్మెల్యేగా జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గెలుపు పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సినీ రంగంతోపాటు ప్రజాసేవకు రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్‌ని అత్యధిక మెజార్టీతో గెలుపొందించడం అభినందనీయం అన్నారు. తెలంగాణ అభిమానులు కేకులు కట్ చేయడంతో పాటు సోషల్ మీడియాతో గుండెలో అభిమానాన్ని బయటికి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా కుందూరు రఘువీర్ రెడ్డి రికార్డ్ విజయం

- 5,59,906 ఓట్ల భారీ మెజార్టీ
- దేశంలోనే రెండవ అతిపెద్ద మెజార్టీ
- నల్లగొండలో రెండవ అతిపెద్ద మెజార్టీ
- నల్లగొండలో మరోసారి ఎగిరిన కాంగ్రెస్ జెండా
- నల్లగొండలో కదలని కారు మూడో స్థానానికే పరిమితం
- రెండు స్థానంతో పరువు నిలబెట్టుకున్న బీజేపి
- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ అర్బన్, జూన్ 4, ప్రభాతవార్త :** పోరాటాల పురిటి నల్లగొండ గడ్డ కాంగ్రెస్‌కు అడ్డాగా నిలిచింది. ఈ పోరాటాల ఖిల్లలో కాంగ్రెస్ పార్టీ మరోసారి విజయ దుందుభి మోగించింది. నల్లగొండ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి 24 రౌండ్లలో 5 లక్షల 59 వేల 906 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఇది దేశంలోనే రెండవ అతిపెద్ద మెజార్టీగా పార్టీ నాయకులు చుప్తున్నారు. కాగా రఘువీర్ రెడ్డి మొదటి రౌండ్ నుండే ఆధిక్యతను కనబరుస్తూ వచ్చారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో 17,25,465 ఓటర్లు ఉండగా 12,70,000 వేల మంది ఓటర్లు ఓటు హక్కులను వినియోగించుకున్నారు. 74.02 శాతం పోలింగ్ నమోదయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి కుందూరు రఘువీర్ రెడ్డికి 7,84,337 ఓట్లు వచ్చాయి. బీజేపి అభ్యర్థి సైదిరెడ్డికి 2,24,431 ఓట్లు రాగా, బీఆర్‌ఎస్ అభ్యర్థ కంచర్ల కృష్ణారెడ్డికి 2,18,417 ఓట్లు వచ్చాయి. వీరిపై కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి 5,59,906 లక్షల ఓట్లు తెలంగాణలోని అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఎన్నికల నిర్వహణ కొరకు 24 రౌండ్స్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. 630 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఆయన గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్లు భవనాల వాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు నియోజకవర్గం ఎమ్మెల్యేలు తీవ్రంగా కృషి చేసి భారీ మెజార్టీ తీసుకువచ్చారు. రఘువీర్ రెడ్డికి మొదటి రౌండులో 26,108 రెండవ రౌండులో 53,392 ఆదవ రౌండులో 1,47,666, 9వ రౌండ్‌లో 2,18,791, 11వ రౌండ్‌లో 26,5383, 19వ రౌండ్‌లో 4,93,215, 23వ రౌండ్‌లో 5,51,168, 24వ రౌండ్‌లో 5,59,56 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాగా రఘువీర్ రెడ్డికి దృవీకరణ పత్రాన్ని పరిశీలకులు మనోజ్ కుమార్ జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూన్దూరు జానారెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ విజయం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ నుంచి పార్లమెంట్ సభ్యులుగా 2014లో గుత్తా సుఖేందర్ రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ నుండి గెలుపొందారు. 2019లో ఉత్తమ్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు. 2024లో కుందూరు రఘువీర్ రెడ్డి విజయ డంకా మోగించారు.

### నల్లగొండ, భువనగిరిలో అంబరాన్నింటిన సంబరాలు

నల్లగొండ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి అత్యధిక మెజారీటన సాధించడంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.



### రెండో స్థానంతో సరిపెట్టుకున్న బీజెపి

నల్లగొండ, భువనగిరి స్థానాలలో బీజేపి పార్టీ మొదటి రౌండ్ నుండి చివరి వరకు రెండో స్థానం దక్కించుకుంది. బీజేపి పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యంత ఓటింగ్ శాతాన్ని పెంచుకుంది. అదేవిధంగా నల్లగొండలో మొదటి రౌండు నుండి 24 రౌండ్ వరకు రెండవ ప్రాణంతో పట్టు నిలుపుకుంది. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ మొదటి నుండి చివరి వరకు మూడో స్థానానికి పరిమితమైంది. కదలని కారులాగనే ఉంది. ఏదేమైనా నల్లగొండ కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా నిలిచింది.

### ప్రశాంతంగా ఓట్ల లెక్కింపు

నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ ఫినిషింగ్, కౌంటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, దాసరి హరిచందన, ఏందిరా ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్‌రావు సూర్య వంశీలు ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా అని చెప్పి దుప్పలపల్లి కౌంటింగ్ కేంద్రంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావుతో కలిసి ఓట్ల లెక్కింపు సరళిని పరిశీలించారు. నియోజకవర్గాల వారిగా కౌంటింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు జారీ చేశారు. కౌంటింగ్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలతో సిబ్బంది కౌంటింగ్‌లో నిమగ్నమయ్యారు.

### ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం..మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రఘువీర్‌ని 5.50 లక్షల ఓట్ల పైచిలుకు అత్యధిక మెజారిటీతో గెలిపించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. భువనగిరిలో 2 లక్షల పై చిలుకు మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. మంత్రి ఉత్తమ్, నేను జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 9 నుంచి 12 స్థానాలు వస్తాయని అనుకున్నామని తెలిపారు. రఘువీర్‌కి ఇంత భారీ మెజార్టీ రావడంలో కాంగ్రెస్ కార్యకర్తల కష్టం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ అత్యధిక మెజారిటీతో గెలిపించిన నల్లగొండ ప్రజలే నా బలగం నాల బలం అన్నారు. ఇంత భారీ మెజారీటీతో గెలిపించిన నా బలగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### నల్లగొండ ప్రజలకు రుణపడి ఉంటా: నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి



నల్లగొండ ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొందిన కందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ 5,59,906 ఓట్ల మెజారిటీ రాష్ట్రంలోనే భారీ మెజారీటీ ఇచ్చిన నల్లగొండ ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. భారీ మెజారిటీ కోసం నాయకులు, కార్యకర్తలు నా విజయం కోసం పని చేశారు. బీఆర్‌ఎస్ పార్టీపై వ్యతిరేకతతో ప్రజలు అసెంబ్లీలో పట్టం కట్టారు. ఆరు నెలల కాంగ్రెస్ పాలనను ప్రజలు నమ్మి నన్ను ఆశీర్వదించారు. నాకు ఇచ్చిన ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని నల్లగొండ పార్లమెంట్ నియోజవర్గం కోసం అభివృద్ధి చేస్తా. డిండి, బ్రాహ్మణ వెల్లంల పెండింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం పనిచేస్తా, ప్రజలు నాపై పెట్టిన నమ్మకాన్ని, వమ్ము చేయకుండా అందరితో కలిసి పనిచేస్తానని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** నల్గొండ పార్లమెంటు సభ్యులుగా రికార్డు మెజారిటీతో కుందూరు రఘువీర్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. సూర్యాపేట నియోజకవర్గం నుండి కుందూరు రఘువీర్ రెడ్డికి 70 వేల భారీ మెజారిటీ ఇవ్వడంలో కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ధన్యవాదములు తెలిపారు. ఈ ఎన్నికలో ప్రతి ఒక్క గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి భారీ మెజారిటీ తీసుకుని వచ్చారని అన్నారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పార్టీ నాయకులు పనిచేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఎన్నికల కోడ్ వనల ప్రభుత్వ కార్యక్రమాలు నిలిచిపోయాయని, కోడ్ తరువాత జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సూర్యాపేటలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అభివృద్ధి పథకాల అమలుపై చర్చిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి, సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పలువురు కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## తుది ఫలితాలు ప్రకటించిన అధికారులు

### ఉత్కంఠకు తెరదించిన పోస్టల్ ఫలితాలు

### అభ్యర్థికి ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని అందజేసిన ఎన్నికల అధికారి

**భువనగిరి, ప్రభాతవార్త :** కొంత ఉత్కంఠకు తెరలేపిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌ను ఎట్టకేలకు ఎన్నికల అధికారులు తెరదించారు. 13,142 మంది పోస్టల్ ఓట్లను వినియోగించుకోగా అందులో 325 ఓట్లు చిత్తు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 6,29,143 ఓట్లు రాగా ... అందులో 5,381 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. అలాగే బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు 4,06,973 ఓట్లు ఉండగా అందులో 5,460 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం 2,56,187 ఓట్లు రాగా అందులో 13,49 పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయి. సీపీయం అభ్యర్థి ఎం.డీ.జహంగీర్‌కు 28,730 ఓట్లు రాగా అందులో 318 పోస్టల్ ఓట్లు నమోదయ్యాయి. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థికు జరిగిన ఎన్నికల్లో 14,01,721 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సమీప బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 2,22,170 ఓట్ల ఆత్యధికను గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య, మునుగోడు, ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామ్యేలు తదితరులు ఉన్నారు.

## చెర్వుగట్టులో మొక్కులు తీర్చుకున్న నాయకులు

### నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త

మంగళవారం విడుదలైన పార్లమెంటు ఎన్నికల ఫలితాలలో తమ అభిమాన నాయకుడు కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లక్ష ఓట్లపైచిలుకు మెజార్టీతో ఘన విజయం సాధించిన సందర్భంగా స్థానిక నాయకులు పర్వతం వేణు తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చామల గెలుపును ఆశీర్వదించిన ప్రజలకు, సహాయ సమకారాలను అందించిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని శాసన సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ప్రజల ఆకాంక్షల మేరకు సుపరిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు తమ ఓటుతో తీర్పునిచ్చారని ఆయన తన హర్షాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సూర్లపాటి వసంత్, ఊటుకూరి శ్రవణ్ కుమార్, నామ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## చామల గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు

...కొరిమి ఓంకారం

**చండూరు రూరల్,4జూన్,ప్రభాతవార్త:**

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రరెడ్డి ఆదేశాల మేరకు అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించి మండలంలో సత్తాచాటామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం అన్నారు.చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు మండల కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా కొరిమి ఓంకారం మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డి చండూరు మండలంలో 6301 పైచిలుకు ఓట్లు సాధించారని,అందుకు కృషి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు,గ్రామ శాఖ అధ్యక్షులు,బూత్ కమిటి ఇన్చార్జ్‌లకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట భూతరాజు ఆంజనేయులు, సాపిడి రాములు,గంట సత్యం,సుజావుద్దిన్,పోలు వెంకటరెడ్డి,పల్లె వెంకన్న,తదితరులు ఉన్నారు.



## రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ రఘువీర్‌రెడ్డి కైవసం

...రుద్రమదేవి నరేంద్రప్రసాద్

**చింతపల్లి,4జూన్,ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజకీయాలలో రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ,దేశంలో 5వ అత్యధిక మెజార్టీతో 5లక్షల 52వేల మెజార్టీ సాధించి చరిత్రను తిరగరాసిన నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అని కుర్మేడు మాజి సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో దేశంలో 5వ అత్యధిక మెజార్టీ సాధించిన రఘువీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఇంతటి విజయానికి కృషి చేసిన బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్‌కు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. చింతపల్లి మండలంలో రఘువీర్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిషలు సైనికుల్లా పని చేసి ఇంతటి మెజార్టీకి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## భువనగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ భారీ గెలుపుతో సంబరాలు

అంబరాన్ని అంటిన కాంగ్రెస్ సబూరాలు



**చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్త**

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భారీ విజయాన్ని సాధించడం పట్ల మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ బాణా సంచాలు కాల్చి విజయోత్సవ సంబూరాలను నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నికల్లో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలను సాధించడం ఖాయమన్నారు. కార ్యక్రమంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి వెల్గ సుజాత రాజశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, జక్కలి అయిలయ్య యాదవ్, కుక్కల నర్సింహా, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె బాలక్రిష్ణ, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, కొరగోని లింగస్వామి, మొగుదాల రమేష్‌గౌడ్, అంతటి బాలరాజు, పోలోజు శ్రీనివాసచారి, దేప రాజు, పస్తం గోపాల్, ఊదరి యాదయ ్య, వర్కాల రవి, కుమార్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయోత్సవ సంబరాలు

**మునగాల ప్రభాతవార్త:**

మునగాల మండల కేంద్రంలో ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల్లో టీడీపి విజయం పట్ల సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గోపాలరావు ఆధ్వర్యంలో టీడీపీ జెండాలతో ముఖ్య నాయకులు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగన్ తిరుపట్ల విసిగేత్తిన జనం ఎన్నికల తీర్పుతో తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాడిపర్తి మోహన్ రావు, జంగిలి గోపి, సైదా, గడ్డం సైదులు, కొండ కాశయ్య, గురునాధం, అశోక్, దేవినేని రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన కాంగ్రెస్ సంబరాలు

**బీబీనగర్, జూన్ 4 ప్రభాతవార్త**



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తన సమీప బిజెపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై భారీ విజయం సాధించడం పట్ల మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పోచంపల్లి చౌరస్తాలో బాణా సంచాలు కాల్చి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పోట్లోళ్ల శ్యామ్‌గౌడ్, మండల అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, పట్టణ అధయ క్షులు పంజాల పెంటయ్యగౌడ్, నాయకులు పంజాల వెంకటేశంగౌడ్, టంటం లక్ష్మయ్య, పంజాల సత్తయ్య, తాళ్ల శ్రీనివాస్, మన్నె బాలరాజు, బెండ ప్రవీణ్, కాసుల రఘునందన్‌గౌడ్, ఎండి.మోహిన్, మహిపాల్‌రెడ్డి, బద్దం వాసుదేవ్‌రెడ్డి, పండాల రమేష్, మంగ లింగేష్ తదితరులున్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు కృతజ్ఞతలు

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి

**అనంతగిరి ప్రభాతవార్త:**



ఈనెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయానికి కారకులైన మండల కాంగ్రెప్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మండలం నుండి 9596 ఓట్ల మెజార్టీ ఇచ్చినందుకు ఓటర్లకు అంత మెజార్టీ రావడానికి కారకులైన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా కార్యకర్తలు పార్టీకి అండగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

# మునుగోడు వార్త

## టిడిపి శ్రేణుల సంబరాలు

**చండూరు రూరల్,4జూన్,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి భారీ విజయం దక్కడంతో తెలంగాణ టిడిపి నాయకులు మంగళవారం మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్ మాట్లాడుతూ ఆంధ్రప్రజలు అభివృద్ధికోసం రాజకీయంగా సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడు చంద్రబాబును గెలిపించారన్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో చంద్రబాబు నాయుడు క్రియాశీలకంగా వ్యవహరిస్తారని,ఏపిని అభివృద్ధిపథంలో నడిపిస్తారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు అబ్బాన బోయిన అంజయ్య యాదవ్,పట్టణ అధ్యక్షుడు గంట అంజయ్య, బోడ భిక్షమయ్య, సింగిరికొండ అనిల్,అనంత సత్యనారాయణ,సాయం రాములు,కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**చండూరు రూరల్,4జూన్,ప్రభాతవార్త:**



భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడంతో మంగళవారం మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం,పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా. కోడి శ్రీనివాసులు,భీమనపల్లి శేఖర్,పున్న ధర్మేందర్,సాపిడి రాములు, కలెట్ల మారయ్య,గండూరి జనార్ధన్,నల్లగంటి మల్లేశం, భూతరాజు వేణు,సయ్యద్ జావీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిలో టిడిపి గెలుపుపట్ల హర్షం

**చింతపల్లి,4జూన్,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి ఘన విజయం సాధించడం పట్ల చింతపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు మంగళవారం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుని గెలిపించి ఏపి ప్రజలు తమ ప్రాంత అభివృద్ధి ఆకాంక్షను చాటుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో టిడిపి బలోపేతానికి కంకణబద్దులు కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు విజయ్‌కుమార్,బాలయ్య, సాలయ్య, సంతోష్, పెద్దయ్య, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో బంగారం దుకాణలలో ఐటి, జీఎస్టీ దాడులు

## మూతపబడిన జ్యువెలర్స్‌షాపులు

మిర్యాలగూడ, జూన్ 4 ప్రభాతవార్త





మిర్యాలగూడ పట్టణంలోని బంగారం దుకాణాలు ఒక్కసారిగా మూతపడ్డాయి. ఇన్‌కామ్‌టాక్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారన్న ప్రచారంతోగుట్టుగా షాపులు మూసిన దుకాణాల యాజమానులు పలాయనం చిత్తగించారు..ఇటీవల జీరోలో బంగారం రవాణా చేస్తూ అంధ్రప్రదేశ్‌లో పలు చోట్లమిర్యాలగూడ వాసులు పట్టుబడ్డారు. ఈ కేసు దర్యాప్తు మొదలుపెట్టిన అక్కడి పోలీసులు, ఇన్‌కామ్‌టాక్స్ అధికారులు నల్లగొండ జిల్లా ఐటి అధికారులకుసమాచారం అందించడంతో..వారు పలు షాపుల్లో గోప్యంగా..తనిఖీలు మొదలు పెట్టారని సమాచారం. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నమిర్యాలగూడ పట్టణం, నల్లగొండ జిల్లాలోనే అత్యధికంగా బంగారం షాపులున్నాయి. నిత్యం లక్షల రూపాయల వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయి.ఇటీవల బంగారం ధరలు అకాశాన్ని అంటుతున్న తరుణంలో కొందరు షాప్ యాజమానులు కేరళ, చైన్నై తదితర ప్రాంతాల నుండి బంగారాన్ని గుట్టుచప్పుడు కాకుండా మిర్యాలగూడకు తరలిస్తూ జీరో దందాకు తెరలేపారు. అనతికాలంలోనే లక్షల రూపాయలు జేబుల్లో నిండుతుండడంతో ఈ జీరో దందా అనేకమంది కొనసాగిస్తున్నారని సమాచారం. బంగారం షాపుల్లో వస్తువులు తయారు చేసిన, అమ్మకాలు జరిపినా అనేక దుకాణాలు యాజమానులు బిల్లులు ఇవ్వకపోవడం గమనార్హం. దీంతో ప్రభుత్వ అదాయానికి గండికొడుతున్నారని అనేక అరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొద్ది రోజుల క్రితం బంగారాన్ని జీరోలో చేసేందుకు వెళుతూ సుమారు మూడు కోట్ల రూపాయలతో అంధ్రప్రదేశ్‌లోని కావలి, నెల్లూరు ప్రాంతాల్లో తనిఖీలలో పట్టుబడిన వారిలో మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన వాసులు ఉండడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై లోతుగా దర్యాప్తు చేపట్టిన ఐటిశాఖ అధికారులుమిర్యాలగూడలో కొనసాగుతున్న జీరో దందాపై తెలంగాణలోని అధికారులకు సమాచారం అందించినట్లు సమాచారం. జిల్లా ఐటి, జీఎస్టీ అధికారులుగుట్టుగా తనిఖీలు చేపట్టినట్లు ప్రచారం జరుగుతోంది. పట్టణంలోని రెండు బంగారం షాపుల్లో అధికారులు తనిఖీలను నిర్వహిస్తూ ఉండడంతోపసిగట్టిన మిగిలిన షాపుల వారు ఏదో ఉపద్రవం ముందుకువచ్చినట్లు ఒకసారిగా షాపులను మూసివేసి పలాయనం చిత్తగించారు.వివరాల కోసం ప్రయత్నించిన పాత్రికేయులకు అధికారులు వివరాలు తెలుపకపోవడం కోస మెరుపు:కాగా ఈ దాడులు ఒక రోజు తోటే పరిమితమవుతాయా..? మిర్యాలగూడలో బంగారం షాపుల జీరో దందాపై పూర్తి కట్టడి చేస్తారా అనేదికొద్ది రోజుల్లో తేలాల్సి ఉంది.

# మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా

**భారీ మెజార్టీతో రఘువీర్ గెలుపు**

**మిర్యాలగూడలో భారీ విజయోత్సవ ర్యాలీ**

**-మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా**

**-నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి**

మిర్యాలగూడ, జూన్ 4 ప్రభాతవార్త

దేశంలోనే 5,62,830 ఓట్ల భారీ మెజార్టీ సాధించి దేశంలోనే రెండో అతిపెద్ద మెజార్టీ సాధించిన నేతగా నల్లగొండ పార్లమెంట్‌కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలిచి చరిత్ర సృష్టించాడు. భారీ మెజార్టీతో రఘువీర్ గెలుపు పట్ల మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అధ్వర్యంలో పట్టణంలోని రామచంద్రగూడెం నుండి ఎన్ఎస్‌పి క్యాంపు వరకు భారీ విజయోత్సవ ర్యాలీనిర్వహించారు.






అనంతరం నల్లగొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ మెజార్టీ ఇచ్చిన నల్లగొండ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. నా విజయం కోసం పనిచేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన రఘువీర్ అరు నెలల కాంగ్రెస్ పాలనను నమ్మి నన్ను అశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనినల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేసి అభివృద్ధి చేస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న డిండి, బ్రాహ్మణ వెల్లంలప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అందరి సమన్వయంతో తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులుశంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, జానీ, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, సపందిరి అనిత, నాగలక్ష్మి, నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, చలపతిరావు, జగ్గారెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి, ఇజ్రాయిల్, కొండా జోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పోలైన ఓట్లు :నియోజకవర్గం మొత్తం 164982 ఓట్లు పోలవగా వీటిలో కాంగ్రెస్ పార్టీకి 99,490, బిజెపి పార్టీకి 36,511, బిఅర్ఎస్ పార్టీకి 28,981ఓట్లు పోలయ్యాయి. నియెజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు 62,979 ఓట్ల అధిక్య్ర రావడం పట్ల ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నియోజకవర్గప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రఘువీర్ గెలుపు పట్ల హర్షం: రాజారమేష్‌యాదవ్‌దేశంలోనే అత్యధిక మోర్టీతో పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన కుందూరు రఘువీర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. రఘువీర్‌కి దట్టి కట్టి శుభాకాంక్షలు తెలిపారు.






# నీట్ ఫలితాల్లో కెఎల్ఎన్ ప్రభంజనం

మిర్యాలగూడ, జూన్ 4 ప్రభాతవార్త





ప్రభుత్వం విడుదల చేసిన నీట్ ఫలితాలలో మిర్యాలగూడ పట్టణంలోని కెఎల్ఎన్ కళాశాల విద్యార్థులు అల్ ఇండియార్యాంకులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. కళాశాలకు చెందిన బి.మేఘన-5959, బి.అద్విత్ కృష్ణ-6124, అఖిల్-6950ర్యాంక్‌లు సాధించి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పి.ఎల్ఎన్ రెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన

# చెరువు కబ్జాకు పాల్పడితే చర్యలు

## -ఎన్ఎస్‌పి డిఈ వెంకటరమణ

మిర్యాలగూడ, జూన్ 4 ప్రభాతవార్త



కట్ట మిగిలింది..చెరువు మాయమైంది శీర్షికన వార్త దినపత్రిలో ఈనెల 4న వచ్చిన కథనానికి స్పందన వచ్చింది. మిర్యాలగూడ ఎన్ఎస్‌పి డిఈ వెంకటరమణ, ఏఈ రామకృష్ణలు వచ్చి చెరువు ప్రాంతాన్ని సమీక్షించి మాట్లాడారు. మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామ చిన్న చెరువు మొత్తం విస్తీర్ణం య 145.5 ఎకరాలు ఉందన్నారు. ఇందులో సుమారు 80 ఎకరాల మేరకు చెరువు అక్రమణకు గురైనట్లు ఇటీవల మత్స్య సహకార సంఘ సభ్యులు కలెక్టర్, అర్డీఓ, తహశీల్దార్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఐబి అధికారులు చెరువు అక్రమణలు పరిశీలించి రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. చెరువు భూమిని అక్రమించినట్లు తెలీతే భూమిని స్వాధీనం చేసుకొనిఅక్రమనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కేసముద్రంలో కాంగ్రెస్ సంబురాలు

కేసముద్రం, జూన్ 4, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల్లో మూనుకోట ఎంపిగా బలరాంనాయక్ గెలుపు పట్ల కాంగ్రెస్‌పార్టీ కేసముద్రం మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. పట్టణ కూడలిలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. బలరాంనాయక్‌కు భారీ మెజారిటీ ఇచ్చిన ఓటర్లందరికి, కృషి చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్, పార్టీ శ్రేణులందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పోలెపల్లి వెంకట్‌రెడ్డి, మాదాసు సారంగం, సంకేపల్లి నారాయణరెడ్డి, కాటం రాంరెడ్డి, బుర్ర నాగిరెడ్డి, వేముల వెంకట్‌రెడ్డి, శ్రావణ్, రాంబాబు, శ్రీశైలం, కోటేశ్వర్, ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

త్రిపురారం,4జూన్,ప్రభాతవార్త:
మంగళవారం ప్రకటించిన లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకు మండల కేంద్రంలో త్రిపురారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు అనుముల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచుకుని పార్టీ జెండాలు చేతబూని విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నల్లగొండ లోక్‌సభ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి భారీ మెజార్టీని అందించిన పార్టీ కార్యకర్తలకు,నాయకులకు విజయాన్ని అంకితమిచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,నాయకులు అనుముల అనంతరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె హుస్సేన్,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్ష,కార్యదర్శులు పిటి



రవి,బాలకృష్ణ,మండల ఎస్సీ,ఎస్టీసెల్ అధ్యక్షులు అవిరెండ్ల వీరయ్య, వెంకట్రాం నాయక్, నారాయణ,నగిరి శీను,వెంకట్రాంరెడ్డి,శంకర్,తదితరులు ఉన్నారు.

# మిన్నంటిన టిడిపి శ్రేణుల సంబరాలు

## భారీగా బాణాసంచా కాల్చిన కార్యకర్తలు

నూతనకల్,4జూన్,ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపొంది అత్యధిక స్థానాలు సాధింపకున్న నేపథ్యంలో మండలంలోని టిడిపి శ్రేణులు మంగళవారం నిర్వహించిన సంబరాలు మిన్నంటాయి.ఈ సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి రావిరాల వంశి ఆధ్వర్యంలో పెన్‌పహాడ్,లింగాల,దూపహాడ్,మాచారం,అనంతారం గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించి భారీగా బాణాసంచా పేల్చారు.కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా వంశి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేత నారా చంద్రబాబు నాయుడని,ఆయన మరల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుభిక్షంగా అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కిందన్నారు.వైకాప పార్టీకి ఆంధ్రప్రదేశ్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మామిడి వెంకటయ్య, మండల ఉపాధ్యక్షులు ఆలీసాబ్, తెలుగు యువత మండల కన్వీనర్ ఇంజమూరి శ్రీనివాస్, నాయకులు మామిడి పాండు,మామిడి రాములమ్మ, చెనగాని మల్లయ్య,జానయ్య ముత్తయ్య, సైదులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు

నూతనకల్,4జూన్,ప్రభాతవార్త:



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం వెలువడిన పార్లమెంట్ నియోజకవర్గ ఫలితాలలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా వజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి కేక్స్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు,ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు ,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు

# నేరేడుచర్లలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం

నేరేడుచర్ల జూన్ 4 ప్రభాతవార్త



నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్లలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిగిరెడ్డి మల్లారెడ్డి, అలక శ్రవణ్‌రెడ్డి, శ్రీను, శ్యాంసుందర్‌రెడ్డి,నాగార్జునరెడ్డి, వి.వెంకన్న, నవీన్, భిక్షం, రాంరెడ్డి, మల్లారెడ్డి, సంజీవరెడ్డి, వెంకన్న, నాగిరెడ్డి, బంగారయ్య, సైదిరెడ్డి తదితరులు పాల్గొనా న్నరు.

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 4 ప్రభాతవార్త
హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపా లకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచా మృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమ లపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు ,, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్య కమానికి సహకరించిన కోదాటి వెంకట రమణారావు, మంచాల శ్రీధర్, శ్రీరంగ రామానుజన్, నాగరాజు, రాము, సాయిలక్ష్మి, లక్ష్మణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు, ముదుంబై మనోహరాచార్యులు, శ్రీను, వంశీకృష్ణ, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






# టిడిపి శ్రేణుల సంబరాలు

మోతె,4జూన్,ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపొంది అత్యధిక స్థానాలు సాధింపకున్న నేపథ్యంలో మండలంలోని టిడిపి శ్రేణులు మంగళవారం నిర్వహించిన సంబరాలు మిన్నంటాయి.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కోడె వాసు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచి బాణాసంచా కాల్చారు.అనంతారం మామిళ్లగూడెం ,విభలాపురం గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేత నారా చంద్రబాబు నాయుడని, ఆయన మరల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుభిక్షంగా అభివృద్ధిపథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.పేద ప్రజలకు పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బయ్య నారాయణ,గుడిపూడి వెంకటరమణ,కొండ వెంకట నరసయ్య,దోసపాటి రాములు,నాగిరెడ్డి వెంకటరెడ్డి,కుర్ర దేవేందర్ నా య క్,హ ను మం తు ,రాములు, విష్ణు,లక్కుడు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నూతనకల్,4జూన్,ప్రభాతవార్త:
కాంగ్రెస్ నల్లగొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో మండలంలోని పెన్‌పహా ్,లింగాల,పొ ట్లప హాడ్,గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుందూరు రఘువీర్‌రెడ్డి 5లక్షల 59 వేల భారీ మెజార్టీ సాధించారని ,దేశంలోనే భారీ మెజార్టీ సాధించిన వారిలో రెండవ వ్యక్తిగా రఘువీర్‌రెడ్డి ఉన్నారన్నారు. అందుల భాగంగా మాజీ మంత్రి ,సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో పెన్‌పహాడ్ మండలంలో 11వేల మెజార్టీని ఆయనకు అందించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెనగాని రాంబాబు,పేరూరి వెంకటేష్, దొంగరి గోపి ,జూకూరి గాంధీ,ఒగ్గు క్రాంతి,షేక్ నజీర్,బొల్లెద్దు శ్రీను,మామిడి చంద్రం,ఒగ్గు భిక్షం,వినోద్, ఉపేందర్,నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవర ఆలయాన్ని పరిశీలించిన పోలీసులు

నూతనకల్,4జూన్,ప్రభాతవార్త:



మండలంలోని నాగులపహాడ్ మూసి ఒడ్డున ఉన్న గంగదేవర ఆలయంలో రెండు రోజుల క్రితం దొంగలు చోరీకి పాల్పడిన విష యం విధితమే.కాగా మం గళ వారం పెన్‌పహాడ్ పోలీ సులు ఆలయం ప్రాంగణాన్ని పరి శీలి ంచారు. దేవాలయంలోని హు ండీని,గేట్లను దేవాలయం చుట్టూ ప్రాంతాలను వారి వెంట తీసు కువచ్చిన పౌడర్‌ను చల్లి ఆధారాలను తీసుకున్నారు.సాధ్యమైనంత త్వరగా చోరీకి పాల్పడిన వ్యక్తులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరత్నం,హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, ప్రవీణ్, గ్రామస్తులు సుంకరబోయిన వెంకన్నయాదవ్, సుంకరబోయిన సతీష్ యాదవ్, నరేందర్ యాదవ్,కొండ జానకిరాములు గౌడ్, ఒగ్గు దేవయ్య,పుల్లయ్య,వెంకటేష్, కిరణ్ యాదవ్,దాసరి లక్ష్మయ్య, కన్నెబోయిన సైదులు,తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి ప్రభాతవార్త:





తుర్కపల్లి మండలం కొండాపూర్ మండలంలోని శ్రీ మాత ఆశ్రమంలో శ్రీ సర్వశక్తీ స్వరూపిణి మాత ఆలయ 28వ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత సర్వేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం మేలుకొలుపు, స్థాపితా దేవతా పూజలు, చండీ హోమము నిర్వహించి కమనీయంగా నిర్వహించారు. అనంతరం ఒగ్గు పూజారులచే ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారిని పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలను శ్రీ పాండురంగ ఆశ్రమం పురోహితులు అప్పల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఒడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తొలిచుక్క మాధవి శ్యామ్ కుమార్, శ్రీ సర్వశక్తి ధార్మిక సేవా సమితి సభ్యులు, వేద బ్రాహ్మణులు అప్పల గోపాల శర్మ, అప్పల భవానంద శర్మ, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, గోధుమ కుంట పోచయ్య, గోనే జహంగీర్, కొంద్రముత్యాలు, బర్ల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




## సాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరు మండలం కూరేళ్ళ గ్రామంలో ఉప్పల సాలయ్య(95) మృతి చెందిన సందర్భంగా మంగళవారం సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వరగన సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి, బోలగొని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెడ చంద్రయ్య, ఏషాల అశోక్, కల్లెం కృష్ణ, పాసికంటి లక్ష్మీ నరసయ్య, సీపీఐ మండల కార్యదర్శిలు జల్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపురంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వీట్ల పంపిణీ కార్యక్రమం బాణసంచా కాల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం ప్రశాంత్, కటకం గనేష్, డొంకెన భాస్కర్, బింగి నరేందర్, పిట్టల నరేష్, కలకుంట్ల సంపత్, కలకుంట్ల బాస్కర్, ఎలిగేటి మదు, బత్తెం అశోక్, బాతెం కిరణ్, మాదురీ భారత్, గడ్డమిది రాజు, బతమ్ సాయి, ఉచ్చేంతల స్వామి, కటకం శివ, బాను పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని స్వర్ణగిరి దేవాలయం ఆవరణలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారు జామున జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు.. స్వర్ణగిరి దేవాయలం ఆవరణలో ఉన్న గోశాల ఎదురుగా డ్రింకింగ్ వాటర్ ఆర్ వో ప్లాంట్ నిర్వహిస్తున్న క్రమంలో ప్లాంట్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న నల్ల వెంకటేష్ తండ్రి నరసింహ(31) విద్యుత్ షాక్‌తో మరణించినట్లు సిబ్బంది గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. కాగా ప్రైవేట్ కాంట్రాక్టర్ గంగాధర్ వద్ద టెక్నీషియన్‌గా నల్ల వెంకటేష్ పని చేస్తున్నట్లు మృతుని స్వగ్రామం శామీర్ పేట మండలం పోతాయిపల్లి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు కేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు పట్ల హర్షం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:




భువనగిరి ఎంపీ చామల గెలుపును హర్షిస్తూ మంగళవారం ఆత్మకూరు(ఎం) టౌన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, శ్రీశైలం, జెడ్పిటీసీ కె.నరేందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడద్డి, జే.నగేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆలయంలో రుద్రాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం మాసశివరాత్రి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, ఫలరసాభిషేకములు, విశేష అభిషకములు జరుగుతాయని ఆలయ ట్రస్ట్ సభ్యులు, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం వారు వివరాలు చెబుతూ భక్త మహా శయులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి అభిషేకములో పాల్గొని తీర్ధ ప్రసాదములు తీసుకొని భోళాశంకరుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## రాజాపేటలో స్వీట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్

రాజాపేట ప్రభాతవార్త:



భువనగిరి పార్లమెంటు సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, జిల్లా రాష్ట్ర నియోజకవర్గ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మాహాత్మ గాంధీ కూడలి వద్ద నినాదాలు చేస్తూ స్వీట్ల పంపిణీ చేశారు. బాణాసంచా కాల్చారు.

## చామల కిరణ్‌కుమార్ గెలుపు పట్ల హర్షం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం చాలా సంతోషకరమని నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అంత నడుస్తూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఎబీసీ మండల చైర్మన్ శిఖ అరవింద్ గౌడ్ పేర్కొన్నారు. మరోసారి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్‌లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయం పట్ల హర్షం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 4 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీలు ఘన విజయం సాధించడం పట్ల హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఆ పార్టీల నాయకులు మంగళవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సైదులు యాదవ్, షేక్ హాసన్ మియా, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అలీ మాట్లాడుతూ వైసిపి జగన్ రాక్షస పాలనతో ప్రజలు విసిగిపోయారని, అందుకే కూటమికి ప్రజలు ఘన విజయం అందించారని అన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌ల పాలనలో ఏపి అభివృద్ధిచెందటం ఖాయమని, ప్రజల ఆశయాలను అనుగుణంగా పరిపాలన ఉంటుందని ఈ సందర్భంగా



నాయకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆవులపాటి శ్రీను, సత్యనారాయణచౌదరి, మంజునాధ శ్రీను, పొలగాని సురేష్, అంజి, గుణగంటి నాగరాజు, కుమార్, అల్లావుద్దీన్, రాజు పాల్గొన్నారు.

## రైతులకు దుకాణదారులు నాణ్యమైన విత్తనాలను అమ్మకం చేయాలి

మేళ్లచెరువు జూన్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో గల ఎరువులు, విత్తనాల దుకాణములను మంగళవారం జిల్లా కోఆపరేటివ్ అధికారి పద్మ, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విత్తనం దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మకం చేయాలని, తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని కోరారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తదుపరి స్థానిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాలను పరిశీలించారు. రైతులంతా తమ తమ భూముల్లో జీలుగు విత్తనాలు చల్లి పూత వచ్చిన తర్వాత కలియదున్నాలని ఇట్టి పచ్చరొట్ట ఎరువుల వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని వివరించారు. ఇక్కడ ఉన్న జీలుగు విత్తనాలు స్టాక్ అయిపోయిన వెంటనే మరల కావలసినంత స్టాక్ సబ్సిడీపై సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సంఘ చైర్మన్ కాకునూరు శంభిరెడ్డి, సహకార సంఘ



కార్యనిర్వహణ అధికారి గుమ్మిత వెంకటరెడ్డి, ఉప వ్యవసాయాధికారులు అన్నపూర్ణ, దుర్గాభవాని, వీరనాగరాజుతోపాటు వ్యవసాయశాఖ, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపి ప్రజలు అరాచకానికి, రౌడీయిజానికి సరైన బుద్ధి చెప్పారు

### టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 4 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి పార్టీని ఓడించి ఏపి ప్రజలు అరాచకానికి, రౌడీయిజానికి సరైన బుద్ధి చెప్పారని హుజూర్‌నగర్ టిడిపి పార్టీ నియోజకవర్గఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టిడిపి కూటమి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మండవ వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ ఏపి ప్రజల తీర్పు జగన్ నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్నారు. కూటమి పార్టీలైన టిడిపి, బిజెపి, జనసేనలకు ఓట్లు వేసిన ఏపి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్ర బాబు సిఎం కాగానే ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చి ఆంధ్రప్రదేశ్‌ను



అబివృద్ధిలోకి తీసుకెళతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగానివెంకటేశ్వర్లుగౌడ్, హుజూర్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు కస్తాల కనకరత్నం, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శీతల రోషపతి, నాయకులు గుండు వెంకటేశ్వర్లుగౌడ్, చల్లా వంశీ, జనసేన నాయకులు శీలం నాగరాజు, చల్లా రామకృష్ణ, తరుణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందం, ఉత్సాహంతో స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు

మేళ్లచెరువు జూన్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో, అన్ని గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబాలు ఆనందం, ఉత్సాహంతో స్వీట్లను పంపిణీ చేశారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో వేలాది కాంగ్రెస్ కుటుంబాల ఆనందం, సంతోషంతో పండుగ వాతావరణం సృష్టించారు. మండల కేంద్రంలో వెంకటరామాపురం, ఎర్రగట్టు తండా, వేపలమాదారం, రేవూరు, రామాపురం, యతిరాజపురం తండా, దుబ్బతండా, వెల్లటూరు కాలనీ, కందిబండ, నల్లబండగూడెం, గాంధీనగర్ తండా, హేమ్లా తండా, జగ్గు తండా, కప్పలకుంటతండా గ్రామాలల్లో వీధి వీధినా కాంగ్రెస్ కుటుంబాలు స్వీట్లు పంచుతూ ఉల్లాసంగా, ఉత్సాహంగా టపాసులు కాలుస్తూ అన్ని దేవాలయాల్లో అభిషేకాలు చేస్తూ భారీ స్థాయిలో పండుగలా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు తమ తమ ద్విచక్ర వాహనాలకు కాంగ్రెస్ జెండాలు కట్టుకొని కాంగ్రెస్ జెండాలతో అన్ని వీధులు, గ్రామాలు కళకళ లాడాయి. దీనికి తోడు మండలంలో ఉన్న తెలుగుదేశం అభిమానులు ప్రతి ఒక్కరు తమ వాహనాలకు తెలుగుదేశం జెండాలు కట్టుకొని జనసేన అభిమానులంతా వాహనాలకు పవన్ కల్యాణ్ జెండాలు కట్టుకొని ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన గెలుపొందడంతో తెలుగుదేశం, జనసేన అభిమానులు ఉత్సాహంతో ఉల్లాసంతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మేళ్లచెరువు మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బోర్డర్‌గా ఆనుకొని ఉండటం వల్ల పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో మేళ్లచెరువు మండలంలో బంధుత్వాలు ఎక్కువగా ఉండటంతో తెలుగుదేశం అభిమానులంతా పండుగ జరుపుకున్నారు. మొత్తం మీద మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంతో కళకళ లాడింది. అన్ని గ్రామాల ప్రజలంతా పనులకు పోకుండా ఎన్నికల ఫలితాలు చూస్తూ సంతోషంతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేరేడుచర్లలో బిజెపి విజయోత్సవం

నేరేడుచర్ల జూన్ 4 ప్రభాతవార్త

కేంద్రంలో ఎన్‌డిఏ కూటమి అత్యధిక స్థానాలు గెలుపొందడం పట్ల నేరేడుచర్లలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రదాన కూడలి వద్ద బిజెపి జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు ప్రార్థనబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, బిజెపి నాయకులు తాళ్ల నరేందర్‌రెడ్డి, కొణతం నాగిరెడ్డి, కడారి ఎల్లయ్య, తాళ్లూరి రమేష్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, చిన్నపల్లి శ్రీనివాస్, రామ్మూర్తి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు జూన్ 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, అనేక రకాల పుష్పాలతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, పంచామృత అభిషేకములు, సీతారాముల సహస్రనామ అర్చనలు, పారాయణములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరా వృద్ధాశ్రమంలో అన్నదానం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 4 ప్రభాతవార్త



మునగాల మండలంలోని ముకుందాపురం వద్ద గల ఇందిరా వృధ్ధాశ్రమంలో ఉన్న పే లక్ష్మి దంపతుల మేనత్త దివంగత పెన్నా పెద్దక్క జ్ఞాపకార్థం మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేల్పుల మోహన్‌రావు మాట్లాడుతూ మాతృమూర్తిగా నాకు సేవలందించిన పెద్దక్క జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పేదలకు, అనాధలకు అన్నదాన కార్య క్రమం ఆమె పేరు మీదుగా నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కో ఆర్డినేటర్ జ్యోతి, వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్, వార్డెన్ రాద, ఆయాలు లక్ష్మమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో ఉత్సాహంగా కూటమి విజయోత్సవ సంబరాలు

నేరేడుచర్ల జూన్ 4 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం పట్ల నేరేడుచర్లలో తెలుగుదేశం పార్టీ, జనసేన, చంద్రబాబు అభిమానుల ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందోత్సాహాల మధ్య విజయోత్సవాన్ని జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాల్వాయి రమేష్, జనసేన నియోజకవర్గ కన్వీనర్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద బాణసంచా పేల్చి అనంతరం మేళ తాళాలతో, డప్పు చప్పుళ్లతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ జెండాలు చేతబూని వీధి వీధినా భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, పొనుగోటి జంగారావు, యడవెల్లి వెంకటరెడ్డి, నరేందర్‌రెడ్డి, అభిమానులు సుంకర క్రాంతికుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు,వెంగళరావు, అల్లు నాగభూషణం, యారవ సురేష్, కోయి సుబ్బారావు, మన్యం బాలకృష్ణ, కుంకు శ్రీనివాసరావు, కుంకు మోహన్‌రావు, పోలవరపు దుర్గాప్రసాద్,కుంకు రాజేష్, చిరుమామిళ్ల రాజేశ్వరరావు, సుంకర ప్రదీప్తి, నిమ్మగడ్డ అన్నపూర్ణ, పాల్వాయి అనిత, కుంకు సులోచన, పచ్చ పద్మ, అల్లు లక్ష్మి, మన్యం దివ్య,మంగమ్మ, జనసేన నాయకులు కొమరాజు శ్రీను, సాయిచరణ్, వాసు,నాయుడు, పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గంలో చామల కిరణ్‌కు 110000పై చిలుకు మెజార్టీ

## కంగుతున్న ప్రతిపక్ష నాయకులు

## నియోజకవర్గంలో ఏ గెలుపైనా మాదే

*తుంగతుర్తి, జూన్ 4 ప్రభాతవార్త:*



భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సుమారు 2లక్షల పదివేల ఓట్ల మెజార్టీతో గెలుపొందగా దీనిలో ప్రముఖ పాత్ర పోషించిన తుంగతుర్తి నియోజకవర్గంలో 110000 మెజార్టీ సాధించడంలో కీలక పాత్ర పోషించిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ నిరంతర కృషితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకుల సహకారంతో నియోజకవర్గంలో కలియ తిరుగుతూ ఎప్పటికప్పుడూ స్థానిక నాయకులతో మాట్లాడుతూ తను గెలిచిన మెజార్టీ 52,000పై చిలుకు సాధించాలన్నదే లక్ష్యంతో కృషి ఫలితంగా నేడు ఫలితాల్లో ఏడు నియోజకవర్గాల్లో అత్యధికంగా 72,000ఓట్లు మెజార్టీ సాధించడం గర్వించదగ్గ విషయం. ప్రతిపక్షాలైన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు చెంపపెట్టుగా మారిందని నాయకులు, మేదావులు విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఫలితాల్లో తాము ముందుంటామని గొప్పలు చెప్పుకున్న బీజేపీ టీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ఫలితాలు గొడ్డలిపెట్టిగా మారింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అహంకారానికి మరొక మారు తేటతెల్లనైంది. ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుతో ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యకం చేస్తున్నారు.

# టిడిపి అధ్వర్యంలో సంబరాలుమిఠాయిలు పంపిణీ

*మిర్యాలగూడ, జూన్ 4 ప్రభాతవార్త*

అంధ్రప్రదేశ్‌లో టిడిపి ఘన విజయం సాధించడం పట్ల మిర్యాలగూడలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్‌ముదిరాజ్ అధ్వర్యంలో భారీ ఎత్తున భాణా సంచాకాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుని గెలిపించి ఏపి ప్రజలు తమ ప్రాంత అభివృద్ధి అకాంక్షను చాటుకున్నారని పేర్కొన్నారు. ఇదే ఊపుతో తెలంగాణలో గ్రామస్థాయిలో టిడిపిని బలోపేతం చేసేందుకు కంకణబద్దులు కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్, చిమట నాగయ్య, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మచ్చా సైదులు, రాష్ట్ర దళిత అధికారప్రతినిధి నూకపంగ కాశయ్య, బొంగరాల మట్టయ్య, జయరాజ్, వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్, శంకర్‌రావు, ప్రభాకర్, తెలుగు యువత మేక అంజి, ఇండ్ల గణేష్, సజ్జల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగాటిడిపి పార్టీ అధ్వర్యంలో మిర్యాలగూడలో మంగళవారం సంబరాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేసినట్లు బిసిసెల్ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి



పోగుల సైదులుగౌడ్ తెలిపారు. మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా పూర్వ వైభవం వస్తుందని, ప్రజల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. అయన వెంట మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ జానీబాషా, వేముల రాజు, దుర్గారావు, వెంకటేశ్వర్లు, దయాకర్, శ్రీను, శివసాయి, శ్రీనివాస్, రామకృష్ణలున్నారు.

# రఘురాంరెడ్డి ఆల్ టైం రికార్డు

## ఇంతటి మెజారిటీని అందించిన ప్రజలకు రుణపడి ఉంటాం

## కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

ఖమ్మం లోక్‌సభ ఎంపీగా రామ సహాయం రఘురాంరెడ్డిని గతంలో ఎప్పుడూ కనీవిని ఎరుగని రీతిలో 4.67లక్షల ఆల్ టైం రికార్డు మెజారిటీని అందించిన ఉభయ జిల్లాల ప్రజలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద గల కిట్స్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సమావేశంలో రఘు రాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి మాట్లాడారు. 18వ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఖమ్మం రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని అన్నారు. ఖమ్మంలోని ఐదు, భద్రా ద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు అసెంబ్లీ నియో జక వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలి పారు. ఖమ్మం పార్లమెంట్ ఏర్పడిన దగ్గర నుం చి ఇంత మెజారిటీ ఎప్పుడూ రాలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎని మిది సీట్లు అందించారని, హైద్రాబాద్ మొదటి నుంచి ఎంఐఎం సోదరులు గెలుస్తారని తెలి పారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల కంటే 1.67 శాతం అధికంగా ఓట్లు నమోదయ్యాయని అన్నారు.



**– బీఆర్ఎస్, బీజేపిది అంతర్గత ఒప్పందం**

రాష్ట్రంలో బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్దులను పెట్టి ఓట్లు బీజేపికి పడేలా చేసిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. అంతర్గతంగా చేసుకున్న ఒప్పందంతోనే 8 సీట్లు గెలవగలిగారని తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

**– ప్రజాస్వామ్యాన్ని బ్రతికించుకుందాం –**

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి అంటే ఈ సారి ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో దేశ రాజకీయాలు మలుపు తిరుగుతాయన్నారు. ఒంటరిగానే కేంద్రంలో ప్రభుత్వాన్నిఏర్పాటు చేస్తామన్న బీజేపి వారి అహంకారినికి ప్రజలు ఫుల్‌స్టాప్ పెట్టారని అన్నారు. దేశంలో ఎన్డీఏ కూటమిలో ఉన్న వారు మరోసారి పునరాలోచించాలని కోరారు.

## తుంగతుర్తి



వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి గ్రాండ్ విక్టరీ

## సర్టిఫికెట్ అందించిన జిల్లా రిటర్నింగ్ అధికారి

ఖమ్మం, జూన్ 4, ప్రభాతవార్త:



లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా గెలిచిన రామసహాయం రఘురాంరెడ్డి గ్రాండ్ విక్టరీ సాధించారు. ఈ ఎన్నికల్లో 4.62లక్షల భారీ మెజార్టీతో విజయం సాధించటంతో ఆయనకు కౌంటింగ్ కేంద్రం వద్ద జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్ జి.కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, ఎస్డీసి ఎం.రాజేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మెరిసిన విద్యాకుసుమం

## -నీట్‌లో ఉత్తీర్ణత సాధించిన ఆదివాసీ విద్యార్థిని హర్షిత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం చిన్నఆర్లగూడెం గ్రామానికి చెందిన పెనుబల్లి హర్షిత అనే ఆదివాసీ విద్యార్థిని మంగళవారం విడుదల అయిన నీట్ పరీక్షల్లో ఆలిండియాలో 4,504 ర్యాంకును సాధించి 466 మార్కులు సాధించి ఉత్తీర్ణురాలు అయింది. ఏజెన్సీలోని మారుమూల గ్రావ ుమైన చిన్నఆర్లగూడెంలో పెనుబల్లి శంకర్, కమలా దంపతులకు జన్మించిన హర్షిత చిన్ననాటి నుంచి విద్యపై మక్కువతో ఉండి పట్టుదలతో చదవింది. 10వ తరగతి ఖమ్మం గురుకులంలో



పూర్తి చేసుకుని ఇంటర్‌ను వరంగల్‌లోని సీవోఈ గురుకులంలో చదివింది. నీట్ పరీక్షలకు సన్నద్ధమై ఎలాగైనా డాక్టర్ కావాలనే పట్టుదలతో శ్రమించింది. ఆమె శ్రమకు ఫలితం దక్కింది. ఆ కుటుంబంలోనే హర్షిత అయిన వంశీకృష్ణ గత సంవత్సరం అస్సాం రాష్ట్రంలోని గౌహతీలో ఐటీ సాధించాడు. నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం పట్ల పలువురు హర్షితను అభినందించారు. ఏజెన్సీలో ఒక విద్యాకుసుమం మెరిసిందని పలువురు ఆనందం వ్యక్త పరిచారు.

# బలరామ్‌నాయక్ గెలుపు కాంగ్రెస్ నాయకుల పనితీరుకు నిదర్శనం

## -టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి బలరామ్‌నాయక్ విజయం కాంగ్రెస్ కార్యకర్తల పనితీరుకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బలరామ్‌నాయక్ గెలుపు కోసం ఎంతో కష్టపడి పనిచేశారని, నాయకులు కార్యకర్తల శ్రమను గుర్తించాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో నర్సంపేట నుంచి 50వేలకు పైగా మెజార్టీ వచ్చిందంటే అది ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి వల్లనే అని అన్నారు. మాధవరెడ్డి ఆదేశాలతో కార్యకర్తలు, నాయకులు ఎంతో కమిట్మెంట్‌గా కలిసి మెలిసి పనిచేసి విజయానికి దోహదపడ్డారన్నారు. మాధవరెడ్డిలాంటి కమిట్మెంట్ ఉన్న నాయకుడిని రాష్ట్ర నాయకత్వం కానీ, దేశ న్యాయకత్వం కాని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రాణంగా భావించి పార్టీ ఎదుగుదల కోసమే మాధవరెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అదిష్టానం టిక్కెట్ కేటాయించకున్నా కూడా స్వాతంత్ర్య అభ్యర్థిగా భరిలో నిలిచి మాధవరెడ్డి అనూహ్య విజయాన్ని సాధించారని అన్నారు. అయినప్పటికి అప్పుడు అధికారం చేపట్టిన టిఆర్ఎస్ పార్టీలో చేరకుండా రాహుల్‌గాంధీ సమక్షంలో సొంత పార్టీలో చేరి ఏఐసిసి సభ్యునిగా ఉంటూ రాష్ట్రంలో, జిల్లాలో పార్టీని పటిష్టం చేస్తూ నర్సంపేటలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికి, ప్రజల మధ్యనే ఉంటూ కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశాడన్నారు. ఆయన కృషి ఫలితంగానే ఆయన మీద నమ్మకంతో ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో మరోసారి గెలిపించాలన్నారు. ఆ రెండు నెలలుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఎంపి ఎన్నికలలో బలరామ్‌నాయక్‌ను బలపర్చి ఆయన గెలుపు కోసం అహర్నిషలు కృషి చేసిన మాధవరెడ్డి నాయకత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం కోసం పార్టీలు పిరాయించకుండా నిజాయితీగా ఉండే మాధవరెడ్డి లాంటి సమర్థత కలిగిన నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర, జాతీయ నాయకులపై ఉందన్నారు. బలరామ్‌నాయక్ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం, పర్యావరణాన్ని రక్షిద్దాం

## -కాలుష్య రహిత ప్రపంచ ఏర్పాటుకు నడుం బిగిద్దాం
## -మన భూమి మన భవిష్యత్తు
## -భూమి పైన జీవజాలం అంతరించిపోనుందా..
## -నేడు పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

నల్లబెల్లి, జూన్ 4, ప్రభాతవార్త

నేటి ప్రపంచం కలుషిత, కాలుష్య, కూరల్లో చిక్కుకొని కొట్టిమిట్టాడుతుంది. ప్రపంచాన్ని పర్యావరణ సమతుల్యం వైపు నడిపించాలంటే వృక్ష సంపద పెంపుతో పాటు ప్లాస్టిక్ రహిత సమాజం వైపు అడుగు వేస్తేనే అది సాధ్యమవుతుంది. ఈ పర్యావరణ సమతుల్యత పర్యావరణ రక్షణ కోసం ప్రపంచాన్నే మన భారతదేశం వైపు చూసే విధంగా మన దేశంలోని శాస్త్రవేత్తలు మేధావులు వన ప్రేమికులు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. పర్యావరణాన్ని రక్షిద్దా కాలుష్య రహిత ప్రపంచాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో నేటి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయుడు ఓదెల చంద్రమౌళితో ప్రభాతవార్త ముఖాముఖి ప్రత్యేక కథనం. సమస్త ప్రాణకోటికి పుట్టినిల్లు మన భూమి అటువంటి భూమి నేడు చావు బతుకులు మధ్య కొట్టుమిట్లాడుతుంది. భూమిని తల్లిగా భావించే భారతీయ సంస్కృతి అది నేడు అభివృద్ధి పేరిట మన భూమిని మనమే నాషనం చేస్తున్నాము. విచ్చలవిడి ప్లాస్టిక్ వాడకం, ఫోన్ రేడియేషన్. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భూమి గురించి కొన్ని ఆసక్తికర విషయాలు... ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఎందుకు జరుపుకుంటాం నేటి పారిశ్రామిక విప్లవంతో భూమి అంతం తప్పదా. ప్లాస్టిక్ ప్రధాన సమస్య.... భూమి అంతం తప్పదా. ఫోన్ రేడియేషన్ కారణంగా అరుదైన జీవజాతులు ప్రపంచంలో అంతరించి పోతూనే ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణలో భారతదేశం భూమిని కాపాడటం ప్రతి పౌరుని బాధ్యత రోజు రోజుకు పర్యావరణంలో గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీంతో అకాల వర్షాలు తీవ్రమైన ఎండలు, తీవ్రమైన కరువు ఇలా ఎన్నో బీభత్సాలకు కారణం పర్యావరణంలో వచ్చే మార్పులే. పర్యావరణంలో మార్పులు సంబవించుటకు కారణం మనుషులు చేసేటువంటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం పలు రకాలుగా జరుగుతుంది. గ్రీన్ హౌస్ గ్యాస్‌లో ఫ్యాక్టరి నుంచి వచ్చేటువంటి ప్రమాదకరమైనటువంటి రసాయనాలు, వాటితో పాటు రైతులు వాడేటువంటి రసాయన ఎరువులు, ప్లాస్టిక్ రెవల్యూషన్ ఇలా ఎన్నో కారణాలతో ఈ రోజు పర్యావరణం. సమతూల్యతను కోల్పోయింది. ఐక్యరాజ్య సమితి 1972 సంవత్సరంలో ఈ పర్యావరణ దినోత్సవం జరుపాలని నిర్ణయించింది. మొదటి పర్యావరణ దినోత్సవం 1973 జూన్ 5న ఒకే ఒక్క భూమి అని థీమ్‌తో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. 2024 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సౌది అరేబియా దేశం నిర్వహిస్తుంది. దీనియొక్క ఉద్దేశం.

### -మనభూమి మన భవిష్యత్....

వేగవంతమైన భూమి పునరుద్దరణ కరువును తట్టుకునే శక్తి ఎడారి కరుణపురోగతి అంశాలపైనే చర్చించడం. అభివృద్ధి భూవినాషనానికి కారణం. అభివృద్ధి పేరుతో అడవులు నరికివేయడం. విచ్చలవిడిగా ఫ్యాక్టరీలు నిర్మించడం అందులోనుండి వ్యర్థ పదార్థాల ద్వారా భూ కాలుష్యం, వాయుకాలుష్యం జరిగి విపరీతమైనటువంటి వాతావరణ అసముతుల్యత ఏర్పడుతుంది. గ్రీన్ హౌస్ గ్యాస్‌ల ప్రభావం వల్ల భూ వాతావరణం వేడెక్కి మంచు ఖండాలు కరిగి సముద్ర మట్టం నిత్యం పెరుగుతూనే ఉంది. దీని వల్ల ఎన్నో జీవరాషులకు అనువైనటువంటి ఈ భూమి కాస్తా ఈ నీటిలో




మునిగి పోతుంది. అదేవిధంగా ప్లాస్టిక్ ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న ఒక పెద్ద సమస్య ప్లాస్టిక్ వాడకుండా ఒక సామాన్య మానవుడు రోజు గడవదంటే అతిశయోక్తి కాదు. ప్లాస్టిక్ వాడకం రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతుంది. దీని వల్ల వాతావరణంలో అనుకోని మార్పులు సంబవిస్తున్నాయి. ఇకముందు మనం ఊహించలేనటువంటి మార్పులు సంబవించే ప్రమాదం ఉంది. ఈ ప్లాస్టిక్ వాడకం వల్ల ఇప్పటికే పలు దేశాలు ప్లాస్టిక్‌న పూర్తి స్థాయిలో నిషేదం చేసినప్పటికి ఇంకా ప్లాస్టిక్‌ను అన్ని దేశాలు నిర్మూలించలేకపోతున్నాయి. అదేవిధంగా వ్యవసాయానికి పనికిరాని భూమి ఎడారిగా మారిపోతుంది. అడవులతో పచ్చగా ఉండాల్సిన భూమి ఈ రోజు ఎడారులతో చెట్లు చేమా లేకుండా నిరుపయోగంగా మారిపోతుంది. అదేవిధంగా ప్రపంచంలో కొన్ని జీవజాతులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి. మనిషి వాడేటువంటి రసాయనాలు, ఫ్యాక్టరీలో వచ్చేటువంటి వ్యర్థ పదార్థాల వల్ల కొన్ని అరుదైన జీవజాతులు అంతరించిపోతూనే ఉన్నాయి. ఇప్పటికే అంతరించిపోయిన జీవజాతులు కొన్ని మిలియన్ సంఖ్యలో ఉన్నాయంటే అతిషయోక్తి కాదు. వీటికి కారణం పర్యావరణంలో జరుగుతున్నటువంటి మార్పు ఇది మానవుని తప్పిదం వల్లే జరుగుతుంది. ఈ భూమిని కాపడటం ఏ ఒక్క ప్రభుత్వ రంగ సంస్థలో లేకపోతే ఎన్‌జీవోలదో లేకపోతే ఏదో కొద్ది మంది వ్యక్తులతో కాదు. ప్రతి పౌరుడు భూ గ్రహంపైన ఉన్నటువంటి ప్రతి పౌరుడు భూమిని కాపాడటానికి తనవంతు కర్తవ్యాన్ని తాను నిర్వహించాలి. కాలుష్య నిరంతర కరువులు కూడా తట్టుకునేటువంటి విధంగా పంటల్లో రూపొందించడం వ్యవసాయ భూములను పునరుద్దరించడం అదేవిధంగా సేంద్రీయ వ్యవసాయానికి తగిన మార్గదర్శకాలు రూపొందించడం ఫ్యాక్టరీ నుండి వచ్చేటువంటి వ్యర్థ పదార్థాల నియంత్రణ అదేవిధంగా జనాభ నియంత్రణ ఇందులో భాగంగానే ఉంది.

### -పర్యావరణ పరిరక్షణలో భారతదేశం....



భారతదేశం అతి పురాతన కాలం నుండే పర్యావరణ పరిరక్షణ ఒక ధ్యేయంగా ఉండేది. అందుకే భారతదేశంలో ప్రతి సంస్కృతి, సాంప్రదాయం పర్యావరణ పరిరక్షణగానే ఉంటుంది. భారతదేశమే ప్రపంచ దేశాలకు ఆదర్శం. రాజుల కాలం నుంచి పర్యావరణాన్ని పరిరక్షించడం అనేది విధిగా నిర్వహిస్తుండేవారు. వేధ కాలం నుండి కూడా భారతీయులు పర్యావరణాన్ని దేవుడిగా భావిస్తూ భూతల్లిని, గాలిని పశుపక్షాదులను కూడా దేవుళ్ళుగా భావిస్తూ పూజిస్తూ ఉండేటువంటి ఆచారాన్ని కొనసాగించేవారు. అందుకే పురాతన కాలంలో భారతదేశమే ప్రపంచ దేశాలకు దిక్సూచిగా ఉండేది. కాని రాను, రాను పాశవిక సంస్కృతి భారతీయులు చొరబడి పర్యావరణానికి విఘాతాన్ని కలిగిస్తుంది. అందుకే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పాటించి ఈ భూమిని మరికొన్ని

# ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ధ్రువీకరణ పత్రం అందజేసిన ఎన్నికల అధికారులు

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ కడియం కావ్యకి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎన్నికల అధికారులు ఫామ్ 22 ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న పోలీస్ డిపార్ట్మెంట్‌కు చెందిన తండ్రికొడుకులు

ప్రభాతవార్త-సుబేదారి:



మంగళవారం రోజు ఏనుమాముల మార్కెట్లో జరిగిన పార్లమెంట్ ఎలక్షన్ కౌంటింగ్ విధుల్లో భాగంగా హనుమకొండ వికాస్‌నగర్ చెందిన సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు హెడ్ కానిస్టేబుల్ అయిన ఎలిమినేటి ముత్తయ్య అదే డిపార్ట్మెంట్‌కు చెందిన ఆయన కుమారుడు ప్రవీణ్ ఇద్దరు తండ్రి కొడుకులు పోలీసులుగా విధులు నిర్వహించారు. కుమారుడు ప్రవీణ్ మాట్లాడుతూ ఇలాంటి సమయం చాలా అరుదుగా వస్తాయని ఈ పరిణామం ఎంతో ఆనందాన్ని కలిగించాయని తండ్రి కొడుకులు సంతోషం వ్యక్తం చేశారు.

# నార్మల్ డెలివరిలపై అవగాహన కల్పించాలి

## డిఎంహెచ్‌వో కళావతిబాయి

చిన్నగూడూరు, జూన్4, ప్రభాతవార్త



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నార్మల్ డెలివరీలపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. మంగళవారం మండలంలోని ఉగ్గంపల్లి పిహెచ్‌సిని సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైద్యులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ వైద్యంపై వారికి నమ్మకం కలిగేలా చికిత్స అందించాలన్నారు. ఇంజక్షన్ చాయా ఓరల్ పీల్స్ ఐయుసిడిపై అవగాహన కల్పించారు. సిజేరియన్ ఆపరేషన్ అయిన పిల్లలు ఆరోగ్యంగా ఉండరని వారికి తెలివితేటలు తక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. నార్మల్ డెలివరిలు ఎక్కువశాతం అయ్యేలా చూడాలని సిస్టర్, ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగ్గంపల్లి వైద్యాధికారి ప్రవీణ్, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మ, హెచ్.వి రాధాకుమారి, స్టాఫ్ నర్సు మాధవి, ఎం.ఎల్‌హెచ్‌పి సుమలత, తార, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జోరు కొనసాగించిన హస్తం

**తిరుగులేని ఆధిక్యంతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

**సమీప బీజేపీ అభ్యర్థిపై 2,22,249తో కాంగ్రెస్ విజయబావుటా**

**కాంగ్రెస్ కంచుకోటగా భువనగిరి జిల్లా**

**కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం**

**తొలిసారిగా పార్లమెంట్‌లో అడుగు పెట్టనున్న చామల**



























**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రత్యర్థులను అంచనాలను తలకిందులు చేస్తూ రికార్డు స్థాయిలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయకేతనం ఎగురవేశారు. కౌంటింగ్ తొలిరౌండ్ నుంచి మొదలుకొని 22వ రౌండ్ వరకు హస్తం హవానే కొనసాగింది. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఇబ్రహీంపట్నం, మునుగోడు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, జనగామ అసెంబ్లీ పరిధిలోని 18,08,585 ఓట్లు ఉండగా 13,88,659 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం నిర్వహించిన కౌటింగ్ ఫలితాలలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 6,23,762 ఓట్లను సాధించారు. అలాగే బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ 4,01,513 సాధించగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం 2,54,838 ఓట్లు, సీపీయం అభ్యర్థి 28,412 ఓట్లు, 23వ రౌండ్ కౌంటింగ్ ఫలితాలను సాధించారు. 23వ రౌండ్ పూర్తయ్యే సరికి 13,88,579 ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యింది. ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం 4 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను తిరిగి కౌంటింగ్ చేయాలని పోటీలో ఉన్న కొంతమంది అభ్యర్థులు పట్టుపట్టడంతో తిరిగి లెక్కించే క్రమంలో తుది ఫలితాన్ని సకాలంలో వెల్లడించలేకపోయారు. కాగా .. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికు మా తొలి రౌండ్‌లో 29,783, రెండవ రౌండ్‌లో 31,203, మూడవ రౌండ్‌లో 31,372, నాలుగవ రౌండ్‌లో 31,833, 5వ రౌండ్‌లో 29, 778, 6వ రౌండ్‌లో 32,147, 7వ రౌండ్‌లో 31,628, 8వ రౌండ్‌లో 33,527, 9వ రౌండ్‌లో 35,035, 10వ రౌండ్‌లో 31,790, 11వ రౌండ్‌లో 31,708, 12వ రౌండ్‌లో 31,512, 13వ రౌండ్‌లో 31,967, 14వ రౌండ్‌లో 34,438, 15వ రౌండ్‌లో 33,619, 16వ రౌండ్‌లో 32,624, 17వ రౌండ్‌లో 33,803, 18వ రౌండ్‌లో 26,493, 19వ రౌండ్‌లో 16,337, 25వ రౌండ్‌లో 12,614, 21వ రౌండ్‌లో 9,799, 22వ రౌండ్‌లో 9,321 ఓట్లు సాధించారు. 23వ రౌండ్‌లో 1,062 పోలయ్యాయి. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు మొదటి రౌండ్‌లో 19,983, రెండవ రౌండ్‌లో 22,708, 3వ రౌండ్‌లో 23,584, 4వ రౌండ్‌లో 20,044 ఓట్లు, 5వ రౌండ్‌లో 20,857 ఓట్లు, 6వ రౌండ్‌లో 20,256, 3వ రౌండ్‌లో 23,285, 8వ రౌండ్‌లో 23,343, 9వ రౌండ్‌లో 20,554, 10వ రౌండ్‌లో 22,436, 11వ రౌండ్‌లో 24,666, 12వ రౌండ్‌లో 22,292, 13వ రౌండ్‌లో 21,875, 14వ రౌండ్‌లో 20,607, 15వ రౌండ్‌లో 19,827, 16వ రౌండ్‌లో 17,714, 17వ రౌండ్‌లో 19,110, 18వ రౌండ్‌లో 15,500, 19వ రౌండ్‌లో 8,216, 20వ రౌండ్‌లో 6,240, 21వ రౌండ్‌లో 4040, 20వ రౌండ్‌లో 37,14, 23వ రౌండ్‌లో 325 పోట్లు పోలయ్యాయి. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన క్యామ మల్లేశం మొదటి రౌండ్‌లో 15,361, 2వ రౌండ్‌లో 13,619, 3వ రౌండ్‌లో 13,491, 4వ రౌండ్‌లో 14,042, 5వ రౌండ్‌లో 13,278, 6వ రౌండ్‌లో 13,177, 7వ రౌండ్‌లో 13, 740, 8వ రౌండ్‌లో 12,713, 9వ రౌండ్‌లో 14,631, 10వ రౌండ్‌లో 13,683, 11వ రౌండ్‌లో 13,094, 12వ రౌండ్‌లో 13,380, 13వ రౌండ్‌లో 12,952, 14వ రౌండ్‌లో 13,182, 15వ రౌండ్‌లో 13,141, 16వ రౌండ్‌లో 12,811, 17వ రౌండ్‌లో 12,512, 18వ రౌండ్‌లో 97,50, 19వ రౌండ్‌లో 4564,20వ రౌండ్‌లో 4581, 21వ రౌండ్‌లో 3206, 22వ రౌండ్‌లో 3241, 23వ రౌండ్‌లో 156 ఓట్లు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి 2,22,249 ఆధిక్యతతో తిరుగులేని విజయం సాధించారు. మధ్యాహ్నం 1 గంటకే తన విజయం ఖాయమని భావించిన కాంగ్రెస్ అభ్యర్థి కౌంటింగ్ కార్యాలయం ముందటకు వచ్చి అభిమానులకు విక్టరీ చూపించి తిరిగి కౌంటింగ్ హాల్‌లోకి వెళ్ళారు. భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయకేతనం ఎగురవేయడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపింది. ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియను ముగించేందుకు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉండడంతో ఆయా పార్టీల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలీసు డిప్యూటీ కమీషనర్ రాజేష్‌చంద్ర గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించారు. 12,356 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరి ఓటింగ్ పూర్తి అయినప్పటికి పోటీలో ఉన్న అభ్యర్థులు కొంతమంది తిరిగి లెక్కించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరగా తిరిగి లెక్కించే ప్రయత్నం చేస్తుండడంతో పూర్తి ఫలితం అందడానికి ఆలస్యం జరుగుతుంది.



## నేడు ఎమ్మెల్సీ కౌంటింగ్

మొదటి పేజీ తరువాయి

ఈ కట్టలు కట్టేందుకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సమయం తీసుకుంటుంది. కౌంటింగ్‌గాను 96 టేబుల్స్‌న్ని ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టేబుల్‌పై 1000 ఓట్లు పెట్టి లెక్కిస్తారు. ముందుగా మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఇది పూర్తయ్యేసరికి అర్ధరాత్రి అయ్యే అవకాశం లేకపోలేదు. పోలైన ఓట్లలో చల్లని ఓట్లను తీసివేసి చెల్లిన ఓట్లను లెక్కిస్తారు. చెల్లిన ఓట్లను బట్టి ఎన్ని ఓట్లు వస్తే గెలుస్తారో లక్ష్యాన్ని నిర్ణయిస్తారు. చెల్లిన ఓట్లు 100 ఉంటే అందులో సగం 50 ఓట్లు కాగా 51 ఓట్లు వచ్చిన అభ్యర్థిని గెలిచినట్లుగా ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్యతో ఓట్లలో అలా రాకపోతే రెండు ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ గాను 2,800 సిబ్బందిని నియమించారు. 1100 కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, 37 మంది ఏఆర్వోలు, 40 మంది తహసిల్దార్లను నియమించారు. అదేవిధంగా 12 జిల్లాల నుంచి మరో 300 మంది సిబ్బందిని రప్పిస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది, కూలీలను అదనంగా మరో 300 మందిని కౌంటింగ్ నిమిత్తం ఉపయోగించనున్నారు. విద్యుత్తు, పోలీస్, ఫైర్ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నలుగురు ఐదుగురు కలిసి ఒకచోట ఉండవద్దు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్‌కు సంబంధించి శిక్షన అధికారులు సిబ్బందికి ఇచ్చారు. కౌంటింగ్ నియమ నిబంధనలు పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో గెలుపు కోసం నిర్ణయించిన టార్గెట్ ఓట్లు ఎవరకి రాకపోతే మొదటి ప్రాధాన్యత ఓట్లలో తక్కువ ఓట్లు వచ్చిన చివరి అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తారు. ఎలిమినేట్ అయిన ఆ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఏఏ అభ్యర్థులకు ఇచ్చారో చూసి ఆ ఓట్లను ఆయా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతలో వచ్చిన ఓట్లకు కలుపుతారు. కలపగా రెండో ప్రాధాన్యత ఓట్లకు కలుపుతారు. కలపగా రెండో ప్రాధాన్యత ఓట్లతో టార్గెట్ వస్తే గెలిచినట్లు అధికారులు ప్రకటిస్తారు. అప్పటికి గెలుపుకు అవసరమైన ఓట్లు ఎవరికి రాకపోతే తర్వాత తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేట్ చేసి ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసిన వారు రెండో ప్రాదాన్యత ఎవరికిచ్చారో చూసి ఆ ఓట్లను ఆయా అభ్యర్థులకు కలుపుతారు. అయినప్పటికీ గెలిచేందుకు ఓటు సరిపడా రాకపోతే తక్కువగా ఓట్లు వచ్చిన అభ్యర్థులను ఎలిమినేట్ చేసుకుంటూ వెళ్తూ గెలుపు టార్గెట్ వచ్చేంతవరకు రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును కొనసాగిస్తారు. ఈ ప్రక్రియ అంతా ముగిసేసరికి రెండు నుంచి మూడు రోజుల సమయం తీసుకుంటుంది. ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ సజావుగా జరిగేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల సిబ్బంది గంట ముందుగానే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ముందుగా బండిల్స్ కడతారు. ఆ తర్వాత కౌంటింగ్ ప్రారంభించి ఫలితాలను తెలుసుకోవాలంటే సమయం పడుతుంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తవుతే కానీ ఫలితాలను తెలుసుకోవచ్చు. పది రోజులుగా పోటీ చేసిన అభ్యర్థులు ఉత్కంఠతతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిల మధ్య ప్రధాన పోటీ జరిగిన సంగతి తెలిసిందే. రెండు రోజుల్లో అభ్యర్థుల ఉత్కంఠతకు తెరపడనుంది.